





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 219 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు మంగళవారం 15 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 219 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE TUE 15 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


# వైసీపీ ఒక ఫేక్ పార్టీ

- పొన్నెకల్లు గ్రామంలో టీడీపీ కార్యకర్తలతో చంద్రబాబు సమావేశం
- పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం
- ప్రజామోదం ఉన్నవారికే పదవులు అని చంద్రబాబు స్పష్టీకరణ



**పెన్ పవర్ డెస్క్:**తెలుగుదేశం పార్టీలో ఏ నాయకుడికైనా పదవులు, బాధ్యతలు దక్కాలంటే క్షేత్రస్థాయిలో ప్రజలు, కార్యకర్తల ఆమోదం తప్పనిసరి అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజల మన్ననలు పొందని నేతలకు పార్టీలో స్థానం ఉండదని తేల్చిచెప్పారు. గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గంలోని పొన్నెకల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశం చేశారు.

రానున్న కాలంలో పార్టీ అధికారాన్ని నిలబెట్టుకోవడానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసేవారికే సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేయకుండా, కార్యకర్తలకు దూరంగా ఉండే నాయకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రతి ఎమ్మెల్యే, నాయకుడు తమ సొంత బూత్‌లో పార్టీని బలోపేతం చేసే బాధ్యత తీసుకోవాలని, అప్పుడే క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులు అవగతమవుతాయని సూచించారు. కుప్పంలో తాను కూడా ఇదే పద్ధతిని అనుసరిస్తానని ఉదహరించారు.

### సొంత మీడియా ఉందని...!

ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "వైసీపీ ఓ ఫేక్ పార్టీ" అని వ్యాఖ్యానించిన ఆయన, వివేకానందరెడ్డి హత్య కేసును తమ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. పాస్టర్ ప్రవీణ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మరణిస్తే, ఆ ఘటనపైనా ప్రభుత్వంపై బురద జల్లారని అన్నారు. సొంత మీడియా ఉందని తప్పుడు వార్తలు, అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బూతు రాజకీయాలకు స్వస్తి పలికేందుకే ప్రజలు తమకు అధికారం ఇచ్చారని, తప్పు చేసిన వారిని శిక్షించి తీరుతామని స్పష్టం చేశారు. లిక్కర్, ఇసుక వంటి విధానాల్లో పూర్తి పారదర్శకత పాటిస్తామని, ఎలాంటి మొహమాటాలకు తావుండదని తెలిపారు.

### గుజరాత్ స్ఫూర్తిగా!

రాష్ట్ర అభివృద్ధికి సుస్థిర ప్రభుత్వం అత్యవసరమని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు. గుజరాత్‌లో బీజేపీ ఐదుసార్లు వరుసగా విజయం సాధించిందని, అదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌లోనూ టీడీపీ సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగాలని ఆకాంక్షించారు. 2019 ఎన్నికల్లో గెలిచి ఉంటే అమరావతి రాజధాని పూర్తయ్యేదని, గత ప్రభుత్వ పాలనలో నిలకడ లోపించడం వల్లే రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతిన్నాయని అభిప్రాయపడ్డారు. తాను తీసుకునే ప్రతి నిర్ణయం రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే తీసుకుంటానని తెలిపారు.

### కార్యకర్తలు స్కిల్ పెంచుకోవాలి

2019–24 మధ్య కాలంలో ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకుని, ప్రాణాలకు తెగించి పార్టీ కోసం నిలబడిన కార్యకర్తల త్యాగాలను చంద్రబాబు కొనియాడారు. వారి కుటుంబాలకు పార్టీ అన్ని విధాలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. పార్టీ యంత్రాంగాన్ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు బూత్, యూనిట్, క్లస్టర్ల వారీగా పర్యవేక్షణ ఉంటుందని, నాయకులు, కార్యకర్తలు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు.

పార్టీ కార్యక్రమాల్లో మహిళలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని, బీసీలే టీడీపీకి వెన్నుముక అని పునరుద్ఘాటించారు. ప్రమాదవశాత్తు మరణించిన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు రూ.5 లక్షల బీమా అందిస్తున్న ఏకైక పార్టీ టీడీపీయేనని గుర్తుచేశారు.

### ప్రతి ఒక్కరికీ పథకాలు

సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి వివక్ష ఉండదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. వచ్చే నెల నుంచే 'తల్లికి వందనం', 'అన్నదాత సుఖీభవ',

వివరాలు 2లో..

## ఏపీలో కృష్ణా నదీ తీరంలో భారీ స్పోర్ట్స్ సిటీ


- అంతర్జాతీయ పోటీలు నిర్వహించేలా స్పోర్ట్స్ సిటీ
- చంద్రబాబు సూచనలతో రంగంలోకి మంత్రి నారాయణ
- కృష్ణా నదీ తీరంలో భూముల పరిశీలన
- 2 వేల ఎకరాల భూమి అవసరం ఉంటుందని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**కృష్ణా నదీ తీరంలో భారీ స్పోర్ట్స్ సిటీ నిర్మించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో ఏపీ పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ మంత్రి నారాయణ నేడు ఇబ్రహీంపట్నం వద్ద కృష్ణా నది లంక భూములను పరిశీలించారు. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల పరిధిలోని పెదలంక, చినలంక భూములను పరిశీలించారు. మంత్రి, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ దాదాపు 3 కిలోమీటర్లు నడిచి లంక భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, మైలవరం నియోజకవర్గంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు పరిశీలిస్తున్నామని వెల్లడించారు.

వివరాలు 2లో..

## ఆ ఒక్కసారి నేను మోసపోయాను... నేను కరెక్ట్ గా అనలైజ్ చేసుంటే మరోలా ఉండేది



- అంబేద్కర్ జయంతి
- గుంటూరు జిల్లా పొన్నెకల్లులో కార్యక్రమం
- హాజరైన సీఎం చంద్రబాబు
- నాడు గొడ్డలిపోటును గుండెపోటు అని నమ్మానని వెల్లడి
- ఆ చిన్న తప్పుకు రాష్ట్రం భారీ మూల్యం చెల్లించిందని ఆవేదన

వివరాలు 2లో..

## చికోటి ప్రవీణ్ కుమార్‌పై నల్గొండలో కేసు నమోదు

- నల్గొండలో హనుమాన్ జయంతి వేడుకలో పాల్గొన్న చికోటి ప్రవీణ్
- రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారంటూ కేసు నమోదు
- సుమోటోగా తీసుకుని కేసు నమోదు చేసిన పోలీసులు


వివరాలు 2లో..



## ఎస్ఎల్‌బీసీ సొరంగంలో వెంటిలేషన్ వ్యవస్థ పునరుద్ధరణ

- ఎస్ఎల్‌బీసీ సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలు... వెంటిలేషన్ వ్యవస్థ పునరుద్ధరణ
- సిబ్బందికి ఆక్సిజన్ అందించేందుకు వెంటిలేషన్ వ్యవస్థ పునరుద్ధరణ
- కన్వేయర్ బెల్టు ద్వారా మట్టిని బయటకు తరలిస్తున్నట్లు ప్రత్యేక అధికారి వెల్లడి
- సొరంగంలో సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని స్పష్టీకరణ

వివరాలు 2లో..



## వక్ఫ్ చట్ట సవరణపై ఏపీలో భగ్గుమన్న నిరసనలు...

### పలు జిల్లాల్లో ముస్లింల ఆందోళన



- వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్‌లో నిరసనలు
- కడప, నెల్లూరు, విజయనగరంలో ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు
- సవరణ బిల్లును 'నల్ల చట్టం'గా అభివర్ణిస్తూ ఉపసంహరించుకోవాలని డిమాండ్
- వక్ఫ్ ఆస్తుల అన్యాక్రాంతానికి, స్వయంప్రతిపత్తి హననానికి కుట్ర అని ఆరోపణలు
- దేశవ్యాప్త ఆందోళనల కొనసాగింపుగా ఏపీలోనూ నిరసన కార్యక్రమాలు

**పెన్ పవర్ డెస్క్:** కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై దేశవ్యాప్తంగా వ్యక్తమవు తున్న వ్యతిరేకత తాజాగా ఆంధ్రప్రదేశ్‌కు విస్తరించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ముస్లిం సంఘాలు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు చేప ట్టాయి. కడప, నెల్లూరు, విజయనగరం జి ల్లాల్లో భారీ ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహిం చి, బిల్లును తక్షణమే ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశాయి. కడప జిల్లా వేంపల్లిలో ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసి) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ జరిగింది. స్థానిక మర్కస్ మసీదు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన ఈ ర్యాలీలో పాల్గొన్నవారు, వక్ఫ్ సవరణ బిల్లును 'నల్ల చట్టం'గా

వివరాలు 2లో..

## భూమన ఆరోపణలు... విజిలెన్స్ నివేదికలతో టీటీడీ ఈవో కౌంటర్

- మాజీ చైర్మన్ భూమన ఆరోపణలు అవాస్తవమన్న ఈవో శ్యామలరావు
- గోశాలలో గతంలోనే అవకతవకలు.. పాత విజిలెన్స్ నివేదికల వెల్లడి
- పురుగులు పట్టిన దాణా, గడువు తీరిన మందుల వాడకం గతంలో జరిగాయని ఆరోపణ
- గోవుల మరణాల సగటు సాధారణమే... దాచిపెట్టడం లేదని వివరణ
- ప్రసాదాలు, నెయ్యి నాణ్యత పెంచామని స్పష్టీకరణ



**పెన్ పవర్ డెస్క్:**తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో గత ప్రభుత్వ పాలనలో పలు విభాగాల్లో భారీ ఎత్తున అవకతవకలు, తీవ్రమైన నిర్లక్ష్యం చోటుచేసుకున్నాయని టీటీడీ కార్యనిర్వహణాధికారి (ఈవో) జె. శ్యామలరావు సంచలన ఆరోపణలు చేశారు. తిరుమలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ఐదేళ్లలో

వివరాలు 2లో..

## రాజధానికి మరో 44 వేల ఎకరాలు కావాలట... చంద్రబాబుపై షర్మిల విమర్శలు

- ఏపీ రాజధాని విస్తరణకు ప్రభుత్వం ఆలోచన
- మరో 44 వేల ఎకరాలు కావాలంటున్నారని షర్మిల ధ్వజం
- అంత అవసరం ఏమొచ్చిందని ప్రశ్న
- గతంలో సేకరించిన 34 వేల ఎకరాల్లో ఏం చేశారో చెప్పాలని నిలదీత



**పెన్ పవర్ డెస్క్:**రాజధాని అమరావతి అంశంలో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర సందేహాలు వ్యక్తం చేశారు. గతంలో రాజధాని నిర్మాణం కోసం సమీకరించిన సుమారు 34 వేల ఎకరాల భూమి వినియోగంపై స్పష్టత ఇవ్వకుండా, కొత్తగా వేల ఎకరాలు సేకరించాల్సిన అవసరం ఏమొచ్చిం దని ఆమె ప్రభుత్వాన్ని

వివరాలు 2లో..

## అటవీ సంపదను తెలంగాణ ప్రభుత్వం నాశనం చేస్తోంది

### కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హర్యానాలో స్పందించిన ప్రధాని మోదీ

- అడవులపై బుల్డోజర్లు పంపడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందన్న మోదీ
- ప్రకృతి నాశనం, వన్యప్రాణులకు హాని ఇదే కాంగ్రెస్ పాలన అని ఆగ్రహం



**పెన్ పవర్ డెస్క్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై స్పందించారు. హర్యానాలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ, అడవులపై బుల్డోజర్లు పంపడంలో తెలంగాణ ప్రభుత్వం నిమగ్నమై ఉందని విమర్శించారు. ప్రకృతి విధ్వంసం, వన్యప్రాణులకు హాని కలిగించడం కాంగ్రెస్ పాలనలో సాధారణ విషయమని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం అటవీ సంపదను నాశనం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు మోసపోతున్నారని అన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ హర్యానాలో 800 మెగావాట్ల థర్మల్ పవర్ యూనిట్‌కు శంకుస్థాపన చేశారు.

వివరాలు 2లో..

## ఏపీ మద్యం కుంభకోణం

### రాజ్ కసిరెడ్డి కోసం హైదరాబాద్‌లో సిట్ వేట ముమ్మరం



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడిగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి కోసం ఏపీ పోలీసుల ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) గాలింపును తీవ్రతరం చేసింది. ఈ క్రమంలో సిట్ అధికారులు హైదరాబాద్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా కసిరెడ్డికి సంబంధం ఉన్నట్లు భావిస్తున్న ప్రదేశాల్లో విస్తృత సోదాలు నిర్వహిస్తున్నారు.మద్యం కుంభకోణం దర్యాప్తులో భాగంగా రాజ్ కసిరెడ్డి పాత్ర కీలకమని సిట్ అధికారులు ముందునుంచీ భావిస్తున్నారు. ఈ కేసు విచారణకు హాజరు కావాలంటూ

వివరాలు 2లో..

- ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డి
- సిట్ విచారణకు పలుమార్లు గైర్హాజరు, ప్రస్తుతం పరారీ
- హైదరాబాద్‌లో కసిరెడ్డి కోసం 10 ప్రత్యేక సిట్ బృందాల గాలింపు
- అరేటా హాస్పిటల్, కసిరెడ్డి నివాసం, కార్యాలయాల్లో విస్తృత సోదాలు
- కుటుంబ సభ్యులు, సన్నిహితుల ద్వారా ఆచూకీ గుర్తించే ప్రయత్నం

## ఎడిటర్ వ్యూ

# ముందుకెళ్లేది ఎలా?

శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ లో ప్రమాదం జరిగిన యాభై రోజులు దాటుతున్నప్పటికీ ఇంకా మృతదేహాల ఆచూకీ లభించలేదు. సహాయక బృందాలు నిరంతరం శ్రమిస్తున్నా ఫలితం లేకుండా పోతుంది. ఎవరు ఏమీ చేయలేని పరిస్థితి. దేశంలో పేరుగాంచిన సంస్థలు రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొంటున్నా ఆశించిన స్థాయిలో పురోగతి లేదు. ఆరుగురి ఆచూకీ కోసం ఇంకా వెదుకులాట కొనసాగుతూనే ఉంది. పన్నెండు బృందాలు నిరంతరం శ్రమిస్తున్నప్పటికీ ముందడుగుపడటం లేదు. దీంతో లోపల చిక్కుకుపోయిన కార్మికుల కుటుంబాలు మాత్రం తమ వారి మృతదేహాలయినా దొరుకుతాయా? లేదా? అన్న అనుమానం వారిలో బయలుదేరి ఆందోళన వ్యక్తమవుతుంది.

**యాభై రోజులు గడుస్తున్నా...**

ఫిబ్రవరి 22వ తేదీన శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ లో ప్రమాదం జరిగింది. అందులో ఎనిమిది మంది చిక్కుకోగా అందులో రెండు మృతదేహాలను మాత్రమే ఇప్పటి వరకూ బయటకు తీసుకురాగలిగారు. 42 మంది ప్రాణాలతో బయటపడినా లోపల ఎనిమిది మంది సజీవ సమాధి అయ్యారు. మార్చి 9వ తేదీన ఇంజినీర్ గురుప్రీత్ సింగ్ మృతదేహం లభించింది. మార్చి 25న మరో ఇంజినీర్ మనోజ్ కుమార్ మృతదేహాన్ని బయటకు తేగలిగారు. మిగిలిన ఆరు మృతదేహాలు మాత్రం చిక్కడం లేదు. సహాయక బృందాలు మొత్తం మూడు షిఫ్ట్ లలో పనిచేస్తున్నప్పటికీ ఇప్పటికి కూడా సహాయక చర్యలు పూర్తి కాకపోవడంపై కార్మికుల బంధువులు పెదవి విరుస్తున్నారు.

**శకలాల తరలింపు...**

అయితే టీబీఎం మిషన్ శకలాల తరలింపు దాదాపు పూర్తి కావచ్చిందని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకూ 173 మీటర్ల వరకూ శిధిలాలను తొలగించామని, మిగిలిన ఎనభ మీటర్ల దూరంలోనే మృతదేహాలు ఉండవచ్చని సహాయక బృందాలు చెబుతున్నాయి. అక్కడకు వెళ్లాలంటే టన్నెల్ పైభాగం నుంచి నీటి ఊట వస్తుండంతో చర్యలకు ఆటంకంగా మారింది. డీ1 , డీ2 పాయింట్లుగా గుర్తించిన సహాయక బృందాలు ఒక్కొక్కటిగా తొలగించుకుంటూ నెమ్మదిగా ముందుకు సాగుతున్నాయి. మట్టి, రాళ్లతో పాటు నీరు ఉబికి వస్తుండటంతో ప్రమాదకరంగా ఉన్న పరిస్థితుల మధ్య తవ్వకాలు జరపాలంటే కష్టంగా మారిందన్నది అధికారుల అభిప్రాయం. నిపుణుల సూచనలతోనే సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# భూమన ఆరోపణలు... విజిలెన్స్ నివేదికలతో టీటీడీ ఈవో కౌంటర్

- మొదటి పేజీ తరువాయి

జరిగిన అక్రమాలపై, ముఖ్యంగా గోశాల నిర్వహణ, ఐటీ విభాగం, కొనుగోళ్లలో జరిగిన అక్రమాలపై పలు కీలక విషయాలను ఆధారాలతో సహా వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు టీటీడీలో వ్యవస్థల ప్రక్షాళనకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. టీటీడీ గోశాలల నిర్వహణపై మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఇటీవల చేసిన ఆరోపణలను ఈవో శ్యామలరావు తీవ్రంగా ఖండించారు. ఆ ఆరోపణలు అవాస్తవమని, హిందువుల మనోభావాలను, టీటీడీ సిబ్బంది ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. గోశాలలో చోటుచేసుకున్న తీవ్ర నిర్లక్ష్యం, అవకతవకలు తమ హయాంలో జరిగినవి కావని, 2021 మార్చి నుంచి 2024 మార్చి మధ్య కాలంలో గత ప్రభుత్వ హయాంలోనే జరిగాయని స్పష్టం చేశారు. ఇందుకు ఆధారంగా గత విజిలెన్స్ నివేదికలను, ఫోటోలు, వీడియోలను ఆయన మీడియాకు చూపించారు.

"గోవులు తాగే నీరు నాచు పట్టినా, పురుగులు పట్టినా ఎవరూ పట్టించుకోలేదు. పురుగులు పట్టిన, దుర్వాసన వస్తున్న నాణ్యత లేని దాణా పెట్టారు. లేబుల్స్ లేని, గడువు తీరిన మందులను వినియోగించారు. గోశాల ప్రాంగణంలో మందులు ఎక్కడపడితే అక్కడ పడేశారు" అని విజిలెన్స్ నివేదికల ఆధారంగా ఈవో ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో మరణించిన గోవుల వివరాలను (సప్రెషన్ ఆఫ్ డెత్స్) కూడా దాచిపెట్టారని, అసలు గోవులు లేని గోశాలకు దాణా సరఫరా చేసినట్లు చూపి నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. అనారోగ్యంతో ఉన్న పశువులను వేరుగా ఉంచకుండా మిగతా వాటితో కలిపి ఉంచడం, కనీసం విజిలెన్స్ అధికారులను కూడా తనిఖీలకు అనుమతించకపోవడం వంటివి గతంలో జరిగాయని నివేదికలను ఉటంకిస్తూ తెలిపారు. ఈ నివేదికలపై గతంలో ఎటువంటి చర్యలు తీసుకోలేదని, తాము ఇప్పుడు ప్రక్షాళన చర్యలు చేపట్టామని ఈవో తెలిపారు.గత మూడు నెలల్లో 100కు పైగా గోవులు చనిపోయాయన్న ఆరోపణను ఖండిస్తూ, జనవరి-మార్చి మధ్య 43 గోవులు మరణించాయని, ఇది గత సంవత్సరాల సగటుకు (నెలకు సుమారు 15) అనుగుణంగానే ఉందని తెలిపారు. వృద్ధాప్యం, అనారోగ్యం కారణంగా సహజ మరణాలు సంభవిస్తాయని, వీటిని దాచిపెట్టడం లేదని, పోస్టుమార్టం నిబంధనల ప్రకారమే నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో 59 దూడలు జన్మించాయని కూడా ఈవో శ్యామలరావు తెలిపారు. గోశాలల్లో సిబ్బంది కొరత ఉందని అంగీకరించి, ఖాళీగా ఉన్న 135 పోస్టులను భర్తీ చేయడానికి కమిటీ వేశామని తెలిపారు. ప్రస్తుత గోశాలల పరిస్థితులు మెరుగ్గా ఉన్నాయని, ఎవరైనా పరిశీలించుకోవచ్చని ఈవో అన్నారు.

టీటీడీ ఐటీ విభాగంలోనూ గత హయాంలో నిబంధనలకు విరుద్ధంగా జీఎం స్థాయి అధికారి నియామకం జరిగిందని ఈవో ఆరోపించారు. ఐటీ విభాగం వైఫల్యం కారణంగానే ఒకే దళారి ఏకంగా 50 సార్లు ఆర్జిత సేవా టికెట్లను పొందగలిగారని తెలిపారు. స్వామివారికి వినియోగించే ఆవు నెయ్యి కొనుగోలులో, అన్నప్రసాదం తయారీలో నాణ్యత లోపించిందని, గతంలో కల్తీ నెయ్యి సరఫరా చేసిన దాతను బ్లాక్ లిస్ట్ లో పెట్టామని తెలిపారు. ప్రస్తుతం నాణ్యమైన నందిని నెయ్యిని వాడుతున్నామని, అన్నప్రసాదాల నాణ్యతను కూడా గణనీయంగా మెరుగుపరిచామని అన్నారు.

ఆర్గానిక్ ప్రసాదాల పేరుతో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారని, కేవలం రూ.3 కోట్ల విలువైన సరుకులకు ఏకంగా రూ.25 కోట్లు చెల్లించినట్లు గుర్తించామని శ్యామలరావు పేర్కొన్నారు. వివాదాస్పద వైష్ణవి డెయిరీకి గత మార్చిలో ఇచ్చిన పాల సేకరణ టెండర్‌ను నాణ్యతా లోపాల కారణంగా రద్దు చేశామని వెల్లడించారు.

తాను జూన్ 2024లో ఈవోగా బాధ్యతలు స్వీకరించే ముందు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశానని, టీటీడీలో వ్యవస్థలు పూర్తిగా దెబ్బతిన్నాయని, వాటిని సరిదిద్దాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని శ్యామలరావు గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన లోపాలను సరిదిద్ది, టీటీడీలో ప్రక్షాళన కార్యక్రమాలు చేపట్టామని, భక్తుల మనోభావాలకు అనుగుణంగా వసతులను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. వ్యవస్థలను గాడిలో పెట్టి, పారదర్శకమైన పాలన అందించడమే తమ లక్ష్యమని ఈవో స్పష్టం చేశారు.

## ఎస్ఎల్‌బీసీ సొరంగంలో వెంటిలేషన్ వ్యవస్థ పునరుద్ధరణ

**పెన్ పవర్ డెస్క్:**ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ప్రమాదం జరిగి 50 రోజులు పైగా గడిచింది. సహాయక చర్యలు చేపడుతున్న సిబ్బందికి ఆక్సిజన్ సరఫరా చేయడానికి వెంటిలేషన్ వ్యవస్థను పునరుద్ధరించారు. ఐదు ఎస్కలేటర్ల ద్వారా మట్టి తవ్వకాలు చేస్తున్నారు. తవ్విన మట్టిని కన్వేయర్ బెల్టు ద్వారా బయటకు తరలిస్తున్నారు. సొరంగం వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివశంకర్ సమావేశమయ్యారు. అనంతరం మాట్లాడుతూ, సహాయక బృందాలు నిర్విరామంగా సేవలు అందిస్తూ ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నాయని అన్నారు. సొరంగంలో సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు.సొరంగం లోపలి నుంచి మట్టి తరలింపు ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు. డీ-వాటరింగ్ ప్రక్రియ కూడా కొనసాగుతోందని అన్నారు. సహాయక బృందాల భద్రతకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

## రాజధానికి మరో 44 వేల ఎకరాలు కావాలట... చంద్రబాబుపై షర్మిల విమర్శలు

- మొదటి పేజీ తరువాయి

సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ల్యాండ్ పూలింగ్ ద్వారా, ఇతర మార్గాల్లో సేకరించిన 34 వేల ఎకరాల్లో అసలు ఏం అభివృద్ధి జరిగిందో చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. "ఆలూ లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లుంది ఏపీ సీఎం చంద్రబాబు తీరు. రాజధాని అమరావతి పేరుతో సేకరించిన 34 వేల ఎకరాల్లో అభివృద్ధికే దిక్కులేదు. పునరుజ్జీవనం పేరుతో ఇప్పుడు మరో 44 వేల ఎకరాలు అర్జెంటుగా అవసరం వచ్చిందట. అందులో అద్భుత ప్రపంచం కడతాడట. అరచేతిలో వైకుంఠం చూపించడం, %గా×% పేరుతో గ్రాఫిక్స్ మాయ చేయడం, లేనిది ఉన్నట్లు నమ్మించడం ఒక్క బాబు గారికే తెలిసిన విద్య. రాజధాని విస్తరణ పేరుతో, విలువైన రైతుల భూములను మళ్ళీ తక్కువకే కాజేసి, తన అనుయాయులకు కట్టబెట్టి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూసే కుట్ర తప్ప మరోటి కాదు. కూటమి ప్రభుత్వానికి భూ దోపిడీపై పెట్టే శ్రద్ధ... ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంపై పెట్టడం లేదు. సేకరించిన భూముల్లో ముందు రాజధాని కట్టాలన్న చిత్తశుద్ధి అసలే లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబును కాంగ్రెస్ పార్టీ పక్షాన సూటిగా ప్రశ్నిస్తున్నాం. రాజధాని విస్తరణకు భూములు సేకరించడం తప్పు కాదు. అఖండ అమరావతికి మోకాలడ్డడం మా ఉద్దేశం అంతకన్నా కాదు. కానీ సేకరించిన 34 వేల ఎకరాల్లో అసలు రాజధాని ఎక్కడ? కూలిపోయే స్థాయిలో ఉన్న తాత్కాలిక కట్టడాలు, ఎటు చూసినా పాడుబడిన భూములు... ఇదేనా ఆంధ్రుల ఆత్మగౌరవం? సింగపూర్ ను తలదన్నే ఆకాశ హర్మ్యాలు ఎక్కడ? రాజధానిని ముందు నిలబెట్టకుండా... ఒక రూపం అంటూ తీసుకురాకుండా... చిత్రాలతో విచిత్రాలు చేస్తూ... ఇప్పుడే 44 వేల ఎకరాలు అదనంగా గుంజుకోవడం అంటే మరో నాలుగు మండలాల రైతులను మోసం చేస్తున్నట్లు కాదా? ఫేజ్-1 లో సేకరించిన 34 వేల ఎకరాల్లో 2 వేల ఎకరాలు మిగలడం ఏంటి? సీడ్ క్యాపిటల్ కి పోను మిగిలిన 20 వేలకు పైగా ఎకరాలు, 15 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఎవరికిచ్చారు? ఏ సంస్థలకు కేటాయించారు? ఏ ప్రాతిపదికన భూములు ఇచ్చారు?... ఈ ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పాలి. 34 వేల ఎకరాలపై వెంటనే పూర్తి స్థాయి శ్వేతపత్రం విడుదల చేయాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

## వక్ఫ్ చట్ట సవరణపై ఏపీలో భగ్గుమన్న నిరసనలు...

- మొదటి పేజీ తరువాయి

పేర్కొంటూ దాన్ని రద్దు చేయాలని, మత సామరస్యాన్ని పరిరక్షించాలని నినాదాలు చేశారు. ఇదే తరహాలో విజయనగరం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద కూడా ముస్లిం సంఘాల ప్రతినిధులు నల్ల వస్త్రాలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు.నెల్లూరు నగరంలోనూ ఈ బిల్లుకు వ్యతిరేకంగా వేలాది మంది ముస్లింలు షాజీ మంజిల్ నుంచి గాంధీ సర్కిల్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, తమ పూర్వీకులు దానం చేసిన ఆస్తులతో సహా వక్ఫ్ ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకుని, వాటిని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని తీవ్రంగా ఆరోపించారు. వక్ఫ్ బోర్డుల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసే ఈ ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, కేంద్రం ఈ చట్ట సవరణను పునఃపరిశీలించి, వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.దేశవ్యాప్తంగా కేరళ, తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో వక్ఫ్ సవరణ బిల్లుపై ఇప్పటికే తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా కూడా జరిగింది. గత కొద్ది రోజులుగా కడపలో మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా సైతం నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటూ, ఇది ముస్లింల ఆస్తులను హరించే కుట్ర అని విమర్శిస్తున్నారు. అయితే, వక్ఫ్ ఆస్తుల దుర్వినియోగాన్ని నిరోధించడానికే ఈ సవరణలు చేశామని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. దీనికి విరుద్ధంగా, ఈ సవరణలు వక్ఫ్ బోర్డుల స్వయంప్రతిపత్తికి, మత స్వేచ్ఛకు భంగం కలిగించేలా ఉన్నాయని నిరసనకారులు, విపక్షాలు ఆరోపిస్తున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన ఈ నిరసన కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ కొనసాగిస్తామని ముస్లిం సంఘాల నాయకులు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం వివాదాస్పద వక్ఫ్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకునే వరకు తమ పోరాటం ఆగదని వారు తేల్చిచెప్పారు.

## ఏపీలో కృష్ణా నదీ తీరంలో భారీ స్పోర్ట్స్ సిటీ

- మొదటి పేజీ తరువాయి

అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించేలా స్పోర్ట్స్ సిటీ ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారని వివరించారు. స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి 2 వేల ఎకరాల భూమి అవసరం ఉంటుందని పేర్కొన్నారు.

కృష్ణా నది లంక భూముల్లో స్పోర్ట్స్ సిటీ సాధ్యాసాధ్యాలపై కమిటీ వేస్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు. ఈ కమిటీలో కలెక్టర్, జల వనరుల శాఖ అధికారులు, ఇతర అధికారులు ఉంటారని తెలిపారు. ఈ కమిటీ స్పోర్ట్స్ సిటీపై నెల రోజుల్లోగా నివేదిక ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా ముందుకు వెళతామని స్పష్టం చేశారు.

ఇక, రాజధాని అమరావతి గురించి కూడా మంత్రి నారాయణ మాట్లాడారు. రాజధాని నిర్మాణ పనులు ఊపందుకుంటున్నాయని వెల్లడించారు. రాజధానిలో 3 వేల మంది కార్మికులు, 500 యంత్రాలు పనిచేస్తున్నట్టు తెలిపారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి 15 వేల మంది కార్మికులు పనుల్లో పాల్గొంటారని వివరించారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణ పనులు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు.

## చికోటి ప్రవీణ్ కుమార్‌పై నల్గొండలో కేసు నమోదు

**పెన్ పవర్ డెస్క్:**బీజేపీ నాయకుడు చికోటి ప్రవీణ్ కుమార్‌పై నల్గొండ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆయన రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారంటూ పోలీసులు సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేశారు. నల్గొండ పోలీసులు ఆయనను విచారణకు పిలిచే అవకాశం ఉంది. రెండు రోజుల క్రితం హనుమాన్ జయంతి సందర్భంగా నగరంలో స్థానిక బీజేపీ నేతలు శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్రలో చికోటి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. చికోటి ప్రవీణ్ కుమార్‌పై పోలీసులు కేసు నమోదు చేయడంపై స్థానిక బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## వైసీపీ ఒక ఫేక్ పార్టీ

- మొదటి పేజీ తరువాయి

'మత్స్యకార భరోసా' వంటి పథకాలను అమలు చేయనున్నట్లు ప్రకటించారు. కార్యకర్తల సంక్షేమం, పార్టీ బలోపేతం, రాష్ట్ర సమగ్రాభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## ఏపీ మద్యం కుంభకోణం

- మొదటి పేజీ తరువాయి

గతంలోనే ఆయనకు నోటీసులు జారీ చేసినప్పటికీ, కసిరెడ్డి స్పందించలేదని, విచారణకు గైర్హాజరై తప్పించుకు తిరుగుతున్నారని సిట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ కుంభకోణం వెనుక ఉన్న మరింత మంది కీలక వ్యక్తుల వివరాలు రాబట్టాలంటే కసిరెడ్డి విచారణ అత్యంత ముఖ్యమని దర్యాప్తు అధికారులు నమ్ముతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది.

హైదరాబాద్‌లో మొత్తం 10 ప్రత్యేక సిట్ బృందాలు ఈ గాలింపు చర్యల్లో పాల్గొంటున్నట్లు సమాచారం. రాజ్ కసిరెడ్డి నివాసం, కార్యాలయంతో పాటు ఆయన సన్నిహితులు, బంధువుల ఇళ్లలో కూడా అధికారులు ఏకకాలంలో సోదాలు చేపడుతున్నారు. ఒకటి రెండు రోజుల పాటు ఈ సోదాలు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. రాజ్ కసిరెడ్డి లభ్యమైతే ఈ కేసు దర్యాప్తులో కీలక పురోగతి లభించవచ్చని, మరిన్ని వివరాలు బయటకు వస్తాయని సిట్ అధికారులు భావిస్తున్నారు. కసిరెడ్డి దొరికితే తక్షణమే అదుపులోకి తీసుకునే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు అంటున్నాయి. రాజ్ కసిరెడ్డి... ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ కు బంధువు అని తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ఐటీ సలహాదారుగా వ్యవహరించారు.

### ఆ ఒక్కసారి నేను మోసపోయాను...

## నేను కరెక్ట్ గా అనలైజ్ చేసుంటే మరోలా ఉండేది

**పెన్ పవర్ డెస్క్:** అంబేద్కర్ జయంతి సందర్భంగా గుంటూరు జిల్లా పొన్నెకల్లులో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలపై ధ్వజమెత్తారు. గోశాలలో గోవులు చనిపోయాయంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. "గోశాలలో పశువులు చనిపోయాయంట... ఆయన (భూమన) బాధపడుతున్నాడంట! దేవుళ్లపై దాడులు చేసిన మీకు (వైసీపీ నేతలు)... ఈ రోజున వెంకటేశ్వరస్వామిపై ఇంత భక్తి వచ్చిందంటే నాకు అర్థం కావడంలేదు. మీరు ఏనాడూ వెంకటేశ్వరస్వామికి సంప్రదాయాలు పాటించిన వాళ్లు కాదు. వెంకటేశ్వరస్వామి మా ఇంటి ఇలవేల్పు. ఆయనకు అపవిత్రత కలిగించే చర్యలకు పాల్పడినప్పుడు బాధ కలుగుతుంది. అలాంటి మీరు... ఇవాళేదో జరగరానిది జరిగిపోయిందంటూ కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఇలాంటి కపట నాటకాలు ఇకనైనా కట్టిపెట్టండి.

ఒకసారి నేను కూడా మోసపోయాను. గొడ్డలి పోటును గుండెపోటుగా నమ్మి ఆ రోజు మోసపోయాను. మీరొక్క విషయం గుర్తుపెట్టుకోవాలి... నేను గనుక అనలైజ్ చేసి కరెక్ట్ గా అర్థం చేసుకుని ఆ రోజే దోషులను అరెస్ట్ చేసుంటే ఏమై ఉండేదో! ఆ ఒక్క చిన్న తప్పుకు రాష్ట్రం భారీ మూల్యం చెల్లించాల్సిన పరిస్థితి వచ్చింది. అందుకే అవతలి వారు చేసే కుట్రలను ప్రజాచైతన్యం ద్వారా జనాల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉంది. లేకపోతే మళ్లీ నష్టం జరిగే అవకాశం ఉంటుంది" అని చంద్రబాబు వివరించారు.

పెన్ పవర్
ప్రకాశం

# జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించండి

## - కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా కు ఎంపీ మాగుంట విజ్ఞప్తి



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 14**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ను ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఒంగోలు మండలం గుండాయపాలెం లోని బకింగ్ హామ్ కెనాల్ పై 17 కోట్ల రూపాయలతో రోడ్డు, బ్రిడ్జి నిర్మించాలని కోరారు. ప్రకాశం జిల్లా వెనుకబడిన ప్రాంతం అయినందున ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గంలో పశ్చిమ ప్రాంతం బాగా వెనకబడి ఉందని, కనుక ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## స్వచ్ఛంద కార్పొరేషన్ నిధులతో 3,చెత్త సేకరణ టాక్టర్లు పంపిణీ

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు









**వలేటివారిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 14**

రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వలేటివారిపాలెం, పోకూరు శాఖవరం పంచాయతీలకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులు 18.60 లక్షలతో కొనుగోలు చేసిన 3 చెత్త సేకరణ ట్రాక్టర్లను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పంచాయతీ అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. పంచాయతీల అభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలోని అన్ని పంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమాలు వేగవంతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. చెత్త సేకరణకు సంబంధించి గతంలో ప్రతి ఇంటి నుంచి డబ్బులు వసూలు చేసే వారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎవరి దగ్గర ఒక పైసా కూడా డబ్బులు తీసుకోకుండా ఉచితంగా చెత్త సేకరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే రోజులలో పంచాయతీల అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ముందుగా ఎంపీడీఓ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేంద్ర దేవ్, తహాశీల్దార్ అబ్దుల్ హమీద్, సర్పంచ్ సాదు శ్రీలత, పార్టీ నాయకులు పరిటాల భాస్కర్ వలేటి నరసింహం వలేటి శ్రీధర్ నాయుడు, కాకుమాని ఆంజనేయులు, కాకుమాని హర్ష, ప్రగడ శ్రీనివాసులు నవులూరి రాజా రమేష్, ఘట్టమనేని లక్ష్మీనరసింహం అధికారులు



# అంగరంగ వైభవంగా
# శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి
# తెప్పోత్సవం

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 14**

రాచర్ల మండలంలోని జేపీ చెరువుకు సమీపంలో నలమల్ల ప్రకృతి సోయగాల మధ్య కొలువుదీరిన శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి తెప్పోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సర్వాంగ సుందరంగా అలంకరించిన తెప్ప పై ఇరువురు దేవేరుల సహిత నెమలిగుండ్ల రంగనాయక స్వామిని వేంచేపచేసి నెమలి గుండంలో తెప్పోత్సవం నిర్వహించారు శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు నిర్వహించిన తెప్పోత్సవం ఆధ్యాత్మిక శోభతో అద్భుతంగా సాగింది. ఈ మహోత్సవంలో వేలాదిమంది భక్తులు పాల్గొని గోవింద నామస్మరణలతో నలమల్ల గిరులు మార్మోగాయి రెండు కొండల నడుమ జాలువారుతున్నం గుండ్లకమ్మ , సుందరమనోహరమైన గుండం , ప్రకృతి సోయగాలు, కోతుల కిచ కిచలు , తేనె తీగల ఝుంకారం, పక్షుల కిల కీలరావాలు, భక్తుల గోవింద నామ స్మరణ , భాజభజంత్రీల మోతల మధ్య నెమలిగుండ్ల రంగడు ఇరువురు దేవేరులతో గుండంలో విహరించారు . ఈ తెప్పోత్సవం దృశ్యం భక్తుల కు కనువిందు చేసింది. వైభవంగా సాగిన ఈ ఉత్సవానికి వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. ప్రత్యేక ఆకర్షణగా మారిన తెప్పోత్సవం కార్యక్రమాన్ని శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి స్వయంగా తమ కుమారుడు శ్రీ దివ్యష్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. భక్తజన సమక్షంలో శ్రీ లక్ష్మీదేవి, భూదేవి సమేత రంగనాయక స్వామి ఉత్సవ విగ్రహాలను లక్ష్మమ్మ వనం వద్ద నుంచి ఊరేగింపుగా, హారతులతో, మంగళవాయిద్యాల మధ్య స్వామి సన్నిధికి నెమలిగుండం వరకు తీసుకువచ్చారు. అనంతరం ప్రకృతి సోయగాలతో నిండిన పర్వత శ్రేణుల మధ్య, సుందరంగా అలంకరించబడిన తీర్థపుష్కరిణిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తెప్పపై స్వామివారి విగ్రహాలతో ఉత్సవం నిర్వహించబడింది. ఈ సందర్భంలో ఎమ్మెల్యే భక్తులతో కలిసి గోవింద నామస్మరణ చేస్తూ తెప్పను ప్రయాణింపజేయడం, భక్తులతో మమేకమవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఉత్సవాన్ని వీక్షించేందుకు వచ్చిన వేలాది మంది భక్తులకు , ఆధ్యాత్మిక శోభ, ఆనందాన్ని పొందారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ, గ్రామస్తులు, స్వచ్ఛంద సేవకులకు ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ పర్వదినం భక్తుల మనసులను పరవశింపజేసే విధంగా సాగిందని,రేపు జరుగు చక్రస్నానం కార్యక్రమం లో భక్తులు అందరూ పాల్గొనాలని, ఆలయ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు.







# ఆగని మట్టి తోలకం..
# ధ్వంసం అవుతున్న రహదారులు

అధికారులు
మా మొర
ఆలకించండి
వెంకటాద్రి పాలెం
రైతుల ఆవేదన

**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 13:**

మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాద్రి పాలెం గ్రామం లోని సర్వే నెంబర్ 116 లో విచ్చలవిడిగా, రైతుల పొలాలకు వెళ్లే దారులు నాశనం అయ్యే రీతిలో అనధికారికంగా మట్టి తోవ్వుతున్నారు. రైతులు నిత్యం పంట పొలాలకు వెళ్లే దారుల కు దగ్గర గా మట్టి తవ్వడం వల్ల భవిష్యత్ లో వర్షం పడ్డప్పుడు దరులు విరిగి, దారులు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. దాదాపు 500 ఎకరాలు లోని రైతులు పోయే దారి ఇబ్బందిగా మారుతున్నది. సబ్ కలెక్టర్, తహసిల్దార్ ఈ అనధికార మట్టి తవ్విన ప్రదేశం ను సందర్శించి, వాస్తవాలు మీరే స్వయంగా తెలుసుకొని, బాధ్యులు మీద క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.మీరు తగిన చర్యలు తీసుకోని పక్షం లో ప్రజాస్వామ్య పద్ధతి లో ప్రజలు ఉద్యమించడం తప్ప మరో మార్గం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రాజధాని నిర్మాణానికి మేము సైతం అంటూ కుంకలమర్రు వాసులు

## - రూ.1,53,100 లక్షల చెక్కును ఎమ్మెల్యే ఏలూరికి అందజేత

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 14**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి కుంకలమర్రు గ్రామస్తులు మేము సైతం అంటూ ముందుకు వచ్చారు. గ్రామస్తుల సహకారంతో సేకరించిన రూ .1,53, 100ల చెక్కును ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కి అందజేశారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అద్భుత ప్రణాళికలతో అమరావతి రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు వేలాది మంది రైతులు స్వచ్ఛందంగా రాజధాని నిర్మాణానికి భూములు అందించారని గుర్తు చేశారు. అద్భుత రాజధాని అమరావతి నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. ఎంతో శ్రమ పట్టుదల ముందు చూపుతో చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక అద్భుత రాజధాని నిర్మించాలని తలంపుతో అడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. కుంకలమర్రు మహిళలు స్వచ్ఛందంగా రాజధాని నిర్మాణానికి విరాళాలు సేకరించి అందించడం అభినందనీయం అన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో మూడు రాజధానులు పేరుతో రాష్ట్రాన్ని జగన్ మోహన్ రెడ్డి ముక్కలు చేయాలని చూశాడని చంద్రబాబు సంకల్పం ముందు జగన్ కుయుక్తులు పనిచేయలేదు అన్నారు. ప్రజలకు మంచి చేయాలని లక్ష్యం,ప్రజా అభివృద్ధిని కాంక్షించే ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు ఆంధ్ర రాష్ట్రానికి వరం అన్నారు. అమరావతి నిర్మాణానికి ప్రత్యేకంగా ఎన్నారై వైదన సుమంత్ కుమార్ ముందుకు రావడం పట్ల ఎమ్మెల్యే ఏలూరి అభినందించారు. అలాగే అమరావతి నిర్మాణానికి విరాళాలు సేకరించిన మక్కిన శివరామ ప్రసాద్ మక్కిన శ్రీదేవి మాధవి లత పద్మలను ఎమ్మెల్యే ఏలూరి ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు.





# భరతమాత ముద్దుబిడ్డ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వాతంత్ర సమరయోధునిగా, అంబేద్కర్ చేసిన సేవలు మరువరానివి







**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 14.**

భారత రాజ్యాంగ నిర్మాత దళిత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,భారతమాత ముద్దుబిడ్డగా పేరు ప్రఖ్యాతలు గడిం చారని కొమరోలు గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దేవరశెట్టి బ్రహ్మయ్య పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని కొమరోలు లోని గ్రామ సచివాలయాల ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బ్రహ్మయ్య అధ్యక్షత వహించగా ,పంచాయతీ ఉప సర్పంచ్ రమణయ్య దళిత నాయకులు కోలా రాజేష్ ,ఎన్జీవో సంఘ నాయకులు కొడవటి గంటి బాబ్జి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా గ్రామ సచివాలయాల ప్రాంగణంలో ఏర్పాటు చేసి ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఆ సందర్భంగా పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ దేశంలో అంటరానితనాన్ని నిర్మూలించి, సమ సమాజ స్థాపనకు కృషి చేసిన గొప్ప నాయకుడు డాక్టర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు .భారత రాజ్యాంగాన్ని నిర్మించి భారతదేశానికి దిశా నిర్దేశం చేసిన గొప్ప మేధావి అని వివరించారు. దళిత నాయకులు రాజేష్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ కేవలం దళితుల నాయకుడు అని చాలామంది అపోహ పడుతున్నారని ,అయితే ఆయన భారతదేశ స్వాతంత్ర సమరంలో పాల్గొన్న సమరయోధుడని, అంతేకాక గొప్ప చదువులు చదివి దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడిన నాయకుడని వివరించారు. భారత రాజ్యాంగాన్ని నిర్మించి భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు సాటిన మహనీయుడని పేర్కొన్నారు. పేదరికం, అంటరానితనాన్ని నిర్మూలించేందుకు, మహిళాభ్యుదయానికి, దళిత బడుగు బలహీన బడుగు వర్గాల అభ్యున్నతికి డాక్టర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని వివరించారు .ఆ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్జీవో నాయకులు కొడవటిగంటి బాబ్జి డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు జనార్దన్ రెడ్డి శ్రీనివాసులు ,మూడు గ్రామ సచివాలయాల సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ గట్టి కృషి చేయాలి

### పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు





**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 14**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ గట్టి కృషి చేయాలని పొదిలి పోలీసు సర్కిల్ ఇనిస్పెక్టర్ టి వెంకటేశ్వర్లు చెప్పారు అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం నాడు స్థానిక ఏబీ ఎం పాఠశాల వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి సి ఐ వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సి.ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో సమానత్వం కోసం అంబేద్కర్ రాజీలేని పోరాటం జరిపిన మహోన్నత వ్యక్తిగా ఆయన అభివర్ణించారు అటువంటి మహనీయుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సి ఉందన్నారు మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమన మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలను వివరించారు కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ మహోన్నత వ్యక్తి



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 14**

భారత రాజ్యాంగ నిర్మాత, పేద బలహీన బడుగు వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహోన్నత వ్యక్తిగా జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి అభివర్ణించారు అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం నాడు స్థానిక ఏ బి ఎం పాఠశాల వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి విజయలక్ష్మి తో పాటు పలువురు బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ రాజ్యాంగ రూపశిల్పి, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజంలో సమానత్వం కోసం చేసిన కృషి ఎంతో ప్రశంసనీయమన్నారు అటువంటి మహనీయుని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సి ఉందన్నారు అలాగే అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలు విజయలక్ష్మి వివరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు మాగులూరి రామయ్య, మండల బిజెపి అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షులు యుద్ధం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా కమ్మవారి సేవాసంఘం వితరణ

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 14**

అద్దంకి మండలం శాంతి నగర్ కు చెందిన ఆళ్ల రామారావు జీవనోపాధి నిమిత్తం 40 వేల విలువచేసె టిఫిన్ బండిని ప్రకాశం జిల్లా కమ్మవారి సేవాసంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ అందజేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యా, వైద్యం, ఉపాధి, క్రీడలు అభివృద్ధికి కమ్మవారి సేవాసంఘం కృషిచేస్తుందని అన్నారు. ఈసందర్భంగా గుంటిగంగ కమ్మవారి సేవాసంఘం వారికీ శాశ్వత అన్నదానం నిమిత్తం లక్ష రూపాయలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో చిడిపోతు వేంకటేశ్వర్లు, కాట్రగడ్డ రఘుపతిరావు, ఆలా హనుమంతరావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, పావులూరి బాపయ్య చౌదరి, మండవ సుబ్బారావు, బొడ్డపాటి వెంకట్, గోగినేని శ్రీనివాసరావు, వడ్డెంపూడి సుజాత, మోటుపల్లి వెంకటేశ్వర్లు చౌదరి, కోచూరి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి, సమాజానికి చేసిన సేవలు మరువరానివి

### అంటరానితనాన్ని పారిద్రోలి సమసమాజాన్ని స్థాపించిన గొప్ప నాయకుడు.

### భారత రాజ్యాంగాన్ని రచించిన మేధావి అంబేద్కర్



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 14.**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి ,సమసమాజ స్థాపనకు చేసిన కృషి ఎన్నటికీ మరువరానివని కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, కొమరోలు మండలం వైసీపీ సీనియర్ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరి పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని కొమరోలు లోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల వైసీపీ కన్వీనర్ రవికుమార్ అధ్యక్షత వహించగా, కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, కొమరోలు ఎంపీటీసీలు షేక్ సుభాని , ఎన్ తిరుపతి రాజు,,కొమరోలు మండలం వైసిపి సీనియర్ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .ఆ సందర్భంగా నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జడ్పిటిసి సభ్యులు వెంకట నాయుడు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి దేశ అభివృద్ధి సంక్షేమానికి దిశ నిర్దేశం చేసిన గొప్ప మేధావి అని పేర్కొన్నారు. దేశంలో అంటరానితనాన్ని నిర్మూలించి సమ సమాజ స్థాపనకు అంబేద్కర్ చేసిన కృషి అందించిన సేవలు ఎన్నటికీ మరువరానివని అన్నారు. దళితులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు . మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరి మాట్లాడుతూ, పేద కుటుంబంలో పుట్టిన అంబేద్కర్ గొప్ప చదువులు చదివి గొప్ప మేధావిగా మారి భారత రాజ్యాంగ నిర్మాతగా ప్రఖ్యాతిగాంచారని పేర్కొన్నారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయాలు, ఆయన చూపిన బాట అందరికీ ఆదర్శప్రాయం అని వివరించారు. కార్యక్రమంలో పలువురు సర్పంచులు ఎంపీటీసీలు వైసీపీ నేతలు కార్యకర్తలు పాల్గొని డాక్టర్ అంబేద్కర్ కు నివాళులర్పించారు.

# ఘనంగా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

### డాక్టర్ శిరీష డాక్టర్ విజయ చందర్





**పెన్ పవర్ ,కంభం ఏప్రిల్ 14**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కంభం లోని కందులాపురం సెంటర్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ శిరీష ప్రియదర్శిని డాక్టర్ విజయ చందర్ హాజరు అయ్యారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం చేసి పూలమాల తో సత్కరించారు. అంబేద్కర్ ప్రపంచ మేధావి, జాతి సమాజం కొరకు అట్టడుగు వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందేందుకు రాజ్యాంగాన్ని నిర్మించారని అందుకే బడుగు బలహీనులకు బిఆర్ అంబేద్కర్ దేవుడయ్యాడని వారు కొనియాడారు భిన్న మతాలు కులాలు, సంస్కృతులు దేశంలో భిన్నత్వంలో ఏకత్వంగా వెరిజల్లుతున్నయంటే అంబేద్కర్ ఆశయాలతోనే కొనసాగుతున్న అన్నారు.రాజ్యాంగం వలన ఎంతోమంది స్ఫూర్తి, ఆయన త్యాగం బడుగు బలహీన వర్గాల కు ఆశకిరణం అన్నారు.తదనంతరం కేక్ కటింగ్ చేసారు. ఈ కార్యక్రమం లో మరియుస్టాఫ్, డా.విజయ్ కుమార్,ప్రవీణ్, కీర్తన గోల్డ్ లోన్స్ ప్రజా సంఘ నాయకుడు తురక శేఖర్ శ్రీనివాస్,అంజి, నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# కొమరోలు మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసిన వాళ్ళు అర్పించిన ఎంపీపీ కామూరి అమూల్య, ఎంపీడీవో మస్తాన్వలి తదితరులు.

**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 14**



కొమరోలు లోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీడీవో మస్తాన్వలి అధ్యక్షత వహించగా, మండలాధ్యక్షురాలు కామూరి అమూల్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఆ సందర్భంగా ఎంపీడీవో ఎంపీపీ తదితరులు బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు .అనంతరం ఎంపీపీ అమూల్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి సమాజానికి చేసిన సేవలు మరువరానివని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప మేధావి అని ఆయన రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయంక నిలిచిందన్నారు. ఎంపీడీవో మస్తాన్వలి మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి సమాజాభివృద్ధికి దేశంలో అంటరానితనం నిర్మూలనకు, దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు కృషి ఎన్నటికీ మరువరానివని పేర్కొన్నారు .ఆ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర రెడ్డి జూనియర్ అసిస్టెంట్ శ్రీనాథ్ టైపిస్టు శేఖర్ రెడ్డి ఆఫీస్ అపార్ట్మెంట్ శ్రీను తో పాటు ఉపాధి హామీ పథకం సిబ్బంది వెలుగు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో 134వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 14**

చంద్రశేఖరపురం పట్టణం లోని మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భగా బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు మరియు టిడిపి నాయకులు పాల్గొని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మనిషి మహోన్నతుడు కావాలంటే విద్య ఒక్కటేనని ఆ విద్యను అనుసరించబట్టే బడుగు బలహీన వర్గాలను వెలుగును నింపిన మహోన్నతుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన కోసం రాసిన భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు చదివి భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు. అంబేద్కర్ ఎన్నో కష్ట, నష్టాలు ఎదుర్కొని ప్రపంచ మేధావిగా గుర్తింపు తెచ్చుకున్నారని చెప్పారు. అంబేద్కర్ జీవితం యువతకు ఆదర్శనీయం కావాలన్నారు. ఇలాంటి మేధావి మన దేశంలో జన్మించడం మనందరికి గర్వ కారణమన్నారు. అంబేద్కర్ భావజాలం, ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరం స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు యన్. సి. మాలకొండయ్య, బత్తుల రమణయ్య, చెరుకుపల్లి వెంకటరెడ్డి,వెంకటకొండయ్య, తిరుపతయ్య, యేసు, ఆవుల వేంకటేశ్వర్లు,ఇండ్ల లక్ష్మణ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర సన్నిధిలో అనిల్ దంపతులు



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 14**

తిరుమల వెంకటేశ్వర స్వామిని శనివారం నాడు రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ దంపతులు దర్శించుకున్నారు అలాగే అనిల్ కుమార్ దంపతులు తమ మొక్కులు తీర్చుకున్నారు అనంతరం అనిల్ మాట్లాడుతూ మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్ని విధాల ఆరోగ్యంగా ఉంటూ, ప్రజాభివృద్ధి కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొంటుండాలని తాను స్వామిని కోరుకున్నట్లు చెప్పారు అలాగే రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కూడా తాను స్వామి వారిని వేడుకున్నట్లు అనిల్ తెలిపారు.

# బడుగు బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.

### కొమరోలు లోని బీసీ బాలుర వసతి గృహంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు -ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి







**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 14**

బడుగు బలహీన వర్గాల దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి పేర్కొన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతోత్సవాన్ని పురస్కరించుకుని కొమరోలు లోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆ కార్యక్రమానికి బీసీ బాలుర హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ డి హరి ప్రసాద్ అధ్యక్షత వహించగా ,ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఆ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీడీవో మస్తాన్వలి ,కొమరోలు బీసీ, యస్. సి బాలుర హాస్టల్ల వెల్ఫేర్ ఆఫీసర్లు డి హరి ప్రసాద్ ఎస్ రామచంద్రారెడ్డి బీసీ బాలికల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మరియమ్మ ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర రెడ్డి జూనియర్ అసిస్టెంట్ శ్రీనాథ్ టైపిస్ట్ శేఖర్ రెడ్డి ,గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు పూలమాలు వేసి నివాళి అర్పించారు .ఆ సందర్భంగా ఎంపీడీవో మస్తాన్వలి మాట్లాడుతూ ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప మేధావి అని, ఆయన రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. భారతదేశంలో అంటరానితనం, వివక్షత, కులమత బేధాలు, పేదరిక నిర్మూలనకు డాక్టర్ అంబేద్కర్ చేసిన కృషి సేవలు ఎన్నటికీ మరువరానివని అన్నారు. అందువల్ల విద్యార్థులు కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేస్తూ ఆయన చూపిన బాటలో నడుస్తూ భావి భారత పౌరులుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని గొప్ప విజ్ఞానవంతుడై దేశాభ్యుదయానికి పాటుపడాలని ఆయన ఉద్బోధించారు. పేదరిక నిర్మూలన, అంటరానితనం, కుల మతాల భేదాభిప్రాయాలను ,తొలగించి సమ సమాజ స్థాపన చేయాలనే దృక్పథంతోనే విద్యార్థులకు ప్రభుత్వం హాస్టల్ లను ఏర్పాటు చేసిందని ,అందువల్ల విద్యార్థులు ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని ఆయన కోరారు .ఆ కార్యక్రమంలో కొమరోలు పట్టణంలోని మూడు హాస్టల్ల విద్యార్థులు మూడు హాస్టల్ కు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న దళిత సేన ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలో పాల్గొన్న "అన్నా"





**మార్కాపురం ఆర్సి ఇంచార్జ్ , పెన్ పవర్ ఏప్రిల్ 14**

దళితుల,అణగారిన వర్గాల ఆత్మబంధు డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మార్కాపురం టౌన్ జగనన్న దళితసేన ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో అన్నదానం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ సమన్వయకర్త శ్రీ అన్నా రాంబాబు మాట్లాడుతూ సామాజిక మార్పుకోసం డా"బి.ఆర్.అంబేద్కర్ ఆనాటి సమాజంలో స్వయాన కష్టనష్టాలు,అవమానాలు చవిచూసి,తనకు తానుగా ఆలోచించి విద్య ద్వారా విజ్ఞానం పొంది లెక్కలేనన్ని డిగ్రీలు పొంది, వాటి ద్వారా చైతన్యం తద్వారా పోరాటం చేసి మార్పు తెచ్చి, అభ్యున్నతి, ఆత్మ గౌరవం స్వయాన సాధించిన యోధునిగా నిలిచి మనందరికీ స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని వివరించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు,దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు అందరికీ ఆచరణీయం

### పొదిలి మండల డిప్యూటీ తాసిల్దార్ షాజిదా



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 14**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు అందరికీ ఆచరణీయమని మండల డిప్యూటీ తహసిల్దార్ షేక్ షాజిదా అన్నారు అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం నాడు మండల రెవెన్యూ కార్యాలయంలో జరిగాయి ఈ సందర్భంగా కార్యాలయంలోని అంబేద్కర్ చిత్రపటానికి డిప్యూటీ తహసిల్దార్ షాజిదా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశానికి అంబేద్కర్ చేసిన సేవలను వివరించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం నందు





**పెన్ పవర్ ,కంభం ఏప్రిల్ 14:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కంభం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం 1. నందు నిర్వహించ డమైనది. ఈ కార్యక్రమానికి అధికారులు రాజకీయ పార్టీ నాయకులు కుల సంఘాలు ప్రజా సంఘాలు ఉద్యోగ సంఘాల నాయకులతో పాటు పలువురు పాల్గొని అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. పలువురు మాట్లాడుతూ సమాజంలోని అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిది అన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.



ఈ కార్యక్రమంలో కందులాపురం సర్పంచ్ తిరుపాలమ్మ కంభం మండలం స్పెషల్ ఆఫీసర్ జిల్లా ఆర్.ఐ.ఓ, సైమన్ విక్టర్ తహసిల్దార్ వి. కిరణ్ కుమార్ ఎంపీడీవో టి. వీరభద్ర చారి ఎస్సై నరసింహారావు మరియు కంభం మండలం దళిత సంఘ నాయకులు పి. సాలెం రాజు సిహెచ్.అరుణ్ దీప్ కె. విజయ్ కుమార్ ఎన్.జయరాజు మరియు సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఈ. రాజేశ్వరమ్మ సాంఘిక సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారులు కె. కోటేశ్వర రెడ్డి ఐ. రామ నాయక్ కె. హేమలత పి. నాగమణివెనకబడిన తరగతుల సంక్షేమ అధికారులు కె.ప్రసాద్ మరియు పార్వతి బాయ్ మరియు సాంఘిక సంక్షేమ మరియు వెనుకబడిన తరగతుల వసతి గృహముల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భారతదేశంలోని అన్ని వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన తాసిల్దార్ డిప్యూటీ తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 14**

భారతదేశంలోని దళిత, బడుగు బలహీన వర్గాలతోపాటు అన్ని వర్గాల అభివృద్ధి పాటుపడిన గొప్ప నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొమరోలు తాసిల్దార్ డి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవ సందర్భంగా సోమవారం కొమరోలు లోని తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తాసిల్దార్ భాగ్యలక్ష్మి అధ్యక్షత నిర్వహించారు. ఆ సందర్భంగా తాసిల్దార్ తో పాటు డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, జూనియర్ అసిస్టెంట్లు డి పెద్ద దేవనాయక్, రంగనాయకులు ,శ్రీ విద్యా, మండల సర్వేయర్ సిలార్ఖాన్, విఆర్వోలు ,వీఆర్ఏలు ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలు మాలు వేసి నివాళులర్పించారు .ఆ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రానంతరం భారతదేశానికి దిశా నిర్దేశం చేసే రాజ్యాంగాన్ని రచించి దేశ అభివృద్ధికి పాటుపడిన మహా మేధావి గొప్ప నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. దేశంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి, అంటరానితనం నిర్మూలనకు, మహిళాభ్యుదయానికి అంబేద్కర్ చేసిన కృషి సేవలు మరువరానివన్నారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, జూనియర్ అసిస్టెంట్ పెద్ద దేవనాయక్ తదితరులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి, సమాజానికి చేసిన సేవలను వివరించి ఆయనకు నివాళులర్పించారు. ఆ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ ఉషారాణి, ఎలక్షన్ కంప్యూటర్ ఆపరేటర్ రాజ్యలక్ష్మి, వీఆర్వోలు ఇక్బాల్ ,రంగనాయకులు ,నాయిబ్ రసూల్, పాండు , హనీషా, రమణారావు ,నారాయణ, రంగనాథ్ ,అంకయ్య , రమణ, సిద్దయ్య ,రాజేశ్వరి ,వెంకటేశ్వర్లు, వీఆర్ఏలు రాజేశ్వరి ,హబీబా, పోలమ్మ, మరియ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగం ప్రజాపాలనకు దిక్సూచి.

### ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు.



**గుడ్లూరు, పెన్ పవర్, ఏప్రిల్ 14:**

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రజాపాలనకు దిక్సూచి వంటిదని ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు అన్నారు.;స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వై.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎంపీడీఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పులి రమేష్, ఏవో రవికుమార్, పంచాయతీ కార్యదర్శి నరేష్, సచివాలయ సిబ్బంది గాయత్రి, సౌభాగ్య, దత్తాత్రేయ, ఎంపీటీసీ గోచిపాతల స్రవంతి, టిడిపి నాయకులు పువ్వాడి వేణుగోపాల్, వున్నం వెంకటేశ్వర్లు, మేకపోతుల రాఘవులు, పాలకిర్తి బ్రహ్మయ్య, సర్పంచ్ పాలకీర్తి శంకర్, ఉపాధి హామీ సిబ్బంది రామకృష్ణ, సన్నీ, వీరబాబు, బాబురావు, సుబ్బు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్ ప్రహ్లాద;తదితరులు పాల్గొన్నారు.

## బేస్తవారిపేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**బేస్తవారిపేట, పెన్ పవర్ ఏప్రిల్ 14**

భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 జయంతిని బేస్తవారిపేట లోని పలు కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఏ జితేంద్రకుమార్, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణారెడ్డి, ఏ ఎస్ డబ్ల్యూ ఓఎస్ కార్యాలయం నందు తాసిల్దార్ జితేంద్రకుమార్, సాంఘిక సంక్షేమ వసతి గృహంలో నందు వార్డెన్ శివ శంకర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మాల మహానాడు గుల్ల సుబ్బయ్య, మంచా సాయి ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో తాసిల్దార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనియాడారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భూదాల ఆనంద్, వేష పోగు భరణి ఆధ్వర్యంలో దానికి ఆర్కేఆర్ నగర్ జంక్షన్ నుండి మెయిన్ రోడ్డు వెంట ర్యాలీ నిర్వహించారు. దానికి పంచాయతీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అంబేద్కర్ రాజ్యాంగం సామాన్యులకు కల్పించిన హక్కుల గురించి వివరించారు. సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాసిల్దార్ జితేంద్రకుమార్, ఎంపీడీవో ఏ ఏవి రంగనాయకులు, జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సిద్దేశ్వర శర్మ ఎ యస్ డబ్ల్యూ ఓ రాజేశ్వరమ్మ ఎమ్మార్పీఎస్ నాయకులు, మాలమహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొమరోలు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన ఏపీఎం రఘునాధ బాబు, సీసీలు, కార్యాలయ సిబ్బంది, మహిళా సమాఖ్య ప్రతినిధులు.



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 14.**

కొమరోలు లోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఆ కార్యక్రమానికి ఏపిఎం రఘునాధ బాబు, అధ్యక్షత వహించగా మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నాగేశ్వరమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఆ సందర్భంగా ఏపిఎం రఘునాథ బాబు, నాగేశ్వరమ్మ, సీసీలు మోష, స్వప్న, అకౌంటెంట్ సౌమ్య తో పాటు మహిళా సమాఖ్య ప్రతినిధులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ,మహిళల అభ్యున్నతికి దేశాభివృద్ధికి, సమాజాభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఆయన చేసిన సేవలు కృషిఎన్నటికీ మరువరానివని అంటూ ఆయన నివాళులర్పించారు. ఆ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు. ఆ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన మహిళలకు స్వీట్లు పంపిణీ చేశారు.

## తిరుమలనాథ స్వామి కి వెండి పదుకులు మరియు అస్తలు బహుకరణ



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 14**

చంద్ర శేఖర పురం మండలం అయ్యాలూరివారి పల్లి గ్రామం పంచాయితి పరిధిలో గల దివ్య క్షేత్రం శ్రీ శ్రీదేవీ భూదేవి సమేత తిరుమల నాద స్వామివారి ఆలయనికి విశ్వ వసు నామ సంవత్సరం సందర్భంగా అయ్యాలూరి వారి గ్రామంనకు చెందిన ముత్యాల వెంకటకొండ రెడ్డి ధర్మ పత్ని రామసుబ్బమ్మ, ముత్యాల భాస్కర్ రెడ్డి ధర్మ పత్నీ భాగ్యలక్ష్మి, ముత్యాల వెంకటేశ్వర్లు రెడ్డి ధర్మ పత్ని అరుణ కుటుంబ సభ్యులు శ్రీదేవీ భూదేవీ ఇరువరికి వెండి పదుకులు మరియు అస్తలు స్వామి వారి సేవకుడు రామమూర్తి కి అందచేశారు. ఈ కార్యక్రమంలో గంగి రెడ్డి రామచంద్రరెడ్డి, రమణ రెడ్డి ధర్మ పత్నీ లక్ష్మీదేవి, గనుగుపెంట నారాయణ రెడ్డి, రోసిరెడ్డి,ఆవుల వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవ సందర్భంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసిన దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్.

### వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులు, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు.

### దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబు.

**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 14**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతోత్సవాన్ని పురస్కరించుకుని దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆ సందర్భంగా దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబు ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు చేసి, నివాళులర్పించారు .అనంతరం కొమరోలు బస్టాండులో, దివ్య ఫ్లెక్సీ ప్రింటింగ్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కూలింగ్ మిషన్లతో ఏర్పాటుచేసిన చలివేంద్రాలకు శరత్ బాబు ప్రారంభోత్సవం చేశారు .ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మాత్రమే కాక, దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప



నాయకుడని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా ,స్వాతంత్ర సమరయోధునిగా, సమ సమాజ స్థాపన కు పాటుపడిన భరతమాత ముద్దుబిడ్డగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు ప్రఖ్యాతులు గడిచారని అంటూ ,ఆయన ఆశయాల సాధనకు కృషి చేయవలసిన అవసరం అందరికీ ఉన్నదని పేర్కొన్నారు. వేసవికాలంలో వాహనదారులు, ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రాలను ఏర్పాటు చేశామని అందువల్ల ప్రజలు వాటి సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు .ఆ కార్యక్రమంలో దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గ్యులేషన్ సభ్యులు ఆమూరి శివరామిరెడ్డి, సుబ్బారెడ్డి ,ఏసురాజు, చిన్నబాబు, కిరణ్ ,కిషోర్, సుమన్ ,ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు. తమ సౌకర్యార్థం చలివేంద్రాలు ఏర్పాటుచేసిన శరత్ బాబుకు వాహనదారులు ప్రయాణికులు పాదచారులు ధన్యవాదాలు తెలిపారు.

## అంబేద్కర్ కు నివాళులర్పించిన మండల టీడీపీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు





**గుడ్లూరు, పెన్ పవర్, ఏప్రిల్ 14:**

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్; 134 జయంతి సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు అమ్మవారిపాలెం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.;మండల టీడీపీ అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని,;ఇతను చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఆయన పుట్టినరోజును అంబేద్కర్ జయంతిగా జరుపుకుంటున్నామని తెలిపారు. అనంతరం అమ్మవారిపాలెం గ్రామ సచివాలయంలో అంబేద్కర్ కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనిగర్ల నాగరాజుతో పాటు గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ గట్టి కృషి చేయాలి

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 14**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ గట్టి కృషి చేయాలని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చెప్పారు అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గల అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు భారత రాజ్యాంగం ఉన్నంతవరకు అంబేద్కర్ ప్రతి ఒక్కరికి గుర్తుంటారని నారాయణరెడ్డి చెప్పారు అటువంటి మహనీయుని ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నారాయణరెడ్డి స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శోభన్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీడీపీఓ అరుణ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**గుడ్లూరు, పెన్ పవర్, ఏప్రిల్ 14:**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు గుడ్లూరు-1 సెక్టారులో ఉన్న గుడ్లూరు-2 అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ టీ.అరుణ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా సీడీపీఓ అరుణ అంబేద్కర్ గురించి వివరించి, ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబెద్కర్ భారత రాజ్యంగ ముసాయిదా చైర్మన్ గా కూడా సేవలు; అందించారన్నారు. అంతేకాకుండా భారత దేశ మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రిగా కూడా పని చేశారన్నారు. దేశంలో అంటరానితనం. కుల నిర్మూలనకై ఎంతగానో కృషిచేశారని సీడీపీఓ ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎం.నాగలక్ష్మి, కె.కామేశ్వరి,;అంగన్ వాడీ కార్యకర్తలు మరియు చెన్నయ్య, గంగోలు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్‌లో డా. బి.ఆర్. అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహణ





**మార్కాపురం ఆర్సీ ఇంచార్జ్ పెన్ పవర్, ఏప్రిల్14:**

సామాజిక న్యాయం, సమానత్వానికి ఆదర్శంగా నిలిచిన భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, మార్కాపురం క్యాంపస్‌లోని డిజిటల్ ఇంటరాక్టివ్ సెమినార్ హాల్‌లో సోమవారం ఉదయం 10:30 గంటలకు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించగా. అంబేడ్కర్ చిత్రపటానికి పుష్పగుచ్ఛం సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.వీ అనిల్ కుమార్ మాట్లాడుతూ, "డా. అంబేడ్కర్ చూపిన మార్గం ప్రతి యువతికి ప్రేరణగా నిలవాలి. విద్య, సమానత్వం, స్వేచ్ఛను ప్రతీ ఒక్కరూ అందించుకోవాలన్న ఆయన కలను నెరవేర్చే దిశగా విద్యార్థులు ముందుకు సాగాలి" అని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, "డా. అంబేడ్కర్ సేవలను గుర్తిస్తూ ప్రతి సంవత్సరం ఈ జయంతిని జరుపుకోవడం ఒక గౌరవకార్యం" అని పేర్కొన్నారు. విద్యార్థులు పాల్గొని, అంబేడ్కర్ జీవిత సందేశాలను ప్రతిపాదిస్తూ ప్రసంగాలు, పోస్టర్ ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమం చివర్లో అన్నివర్గాల వారు కలిసి ఆయన ఆశయాలపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ముఖ్యపాత్ర వహించిందని కళాశాల వర్గాలు తెలియజేశా.

# అంబేడ్కర్ స్ఫూర్తితో ప్రభుత్వ పాలన

### - ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘన నివాళి

### - అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే ఏలూరి



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 14**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ , ఎన్టీఆర్ విగ్రహాలకు ఎమ్మెల్యే ఏలూరి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా, స్వాతంత్ర్యోద్యమ వీరుడిగా దేశానికి ఆ మహానుభావుడు అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని నిర్మించేందుకు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి ఆయన ఆశయాల దిశగా తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలకు భరోసా కల్పిస్తామని.. పేదల సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. భారతీయ సమాజానికి అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శ ప్రాయమైనదన్నారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని కొనియాడారు.


# ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 14**

చంద్రశేఖరపురం మండలంలోని దర్శిగుంట పేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణాన్ని ఏర్పాటు చేసేందుకు నేషనల్ హైవే 167/బి పక్కన గల స్థలాన్ని గ్రామస్తులతో కలిసి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, మండల టిడిపి నాయకులు బోయళ్ల నారాయణరెడ్డి, ఎస్సీ మాలకొండయ్య, అట్లూరి రామకృష్ణంరాజు,చావా చంద్రశేఖర్, గోదాసు జయరాములు, పావలి తిరుపతయ్య గ్రామస్తులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పుర్రెతో క్షుద్ర పూజలు.. భయాందోళనలో ప్రజలు



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 14**

గిద్దలూరు నగరపంచాయతీ లో కొండపేట సమీపంలో సోమవారం క్షుద్ర పూజలు కలకలం రేపాయి. గుర్తుతెలియని వ్యక్తులు ముగ్గులు వేసి నిమ్మకాయలు, పెట్టి పసుపు కుంకుమతో పాటు మనిషి పుర్రెను పెట్టి క్షుద్ర పూజలు నిర్వహించారు . ఆపూజను చూసిన ప్రజలు ఒక్కసారిగా అవాక్కై భయ కంపితులయ్యారు. క్షుద్రపూజలు ఇటీవల అక్కడక్కడ జరుగుతున్నాయి. ఎవరు ఎప్పుడు వచ్చి ఈపూజలు చేస్తారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్షుద్ర పూజలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు .

## అంబేద్కర్ ఆశయాలను కూటమీ ప్రభుత్వం అమలుచేస్తుంది

### టిడిపి నియోజకవర్గ ఇన్ చార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు






**ఆర్ సి ఇన్ చార్జీ యర్రగొండపాలెం పెన్ పవర్ ఏఫ్రియల్ 14**

సమాజంలో అసమానతలు తొలగి పేదరికంలేని నవ సమాజ నిర్మాణం జరగాలని బాబాసాహేబ్ అంబేద్కర్ అభిలషించారని,ఆదిశగా రాష్ట్రంలోని చంద్రన్న నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని టిడిపి నియోజకవర్గ ఇన్ చార్జ్ గూడూరిఎరిక్షన్ బాబు అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించారు. అనంతరం బాబు జగ్జీవన్ రాం అంబేద్కర్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు,దేశ స్వాతంత్ర్య అనంతరం దేశంలోని అసమానతలు తొలగి స్వేచ్ఛా,సమానత్వం ,సౌభ్రాతత్వం, అందరికి అందాలని రాజ్యాంగాన్ని రచించారని అన్నారు.నేడు మనం అనుభవిస్తున్నా స్వాతంత్ర్యఫలాలు ,వాక్ స్వాతంత్ర్యం,ప్రాధామిక హక్కులు,ప్రాధమిక సూత్రాలు అంబేద్కర్ అందించిన వరాలని అన్నారు. వెనుకబడిన కులాలకు అభివృద్ధిపథంలో నడిపించి, రాజకీయహక్కులను అందించిన మహానుబావుడి ఆశయ సాధనకోసం అందరు పాటుపడాలన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ రచన సమయంలో ఇతర దేశాల రాజ్యాంగాలకంటే గోప్పగా, మన ప్రజాస్వామ్య దేశంలోని విభిన్న కులాలకు, విభిన్నమతాలకు అనుగుణంగా రచన చేయడం అందరి అదృష్టమని అన్నారు. నేడు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు రాజ్యాంగం స్పూర్తితొ ప్రజారంజక పాలన అందిస్తున్నారని,ఆయనకు మనమందరం మద్దతు తెలుపాలని కోరారు. అనంతరం వివిధ పాఠశాలల్లో ప్రతిభ కనపర్చిన విద్యార్ధిని విధ్యార్దులకు జ్ఞాపికలను,మెడల్స్‌ను అందజేసారు. ఈకార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గోన్నారు.

# మనువాదం కడిగేసి మానవత్వం నింపిన మహా మనిషి అంబేద్కర్

## ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**ఆర్ సి ఇన్ చార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఏఫ్రియల్ 14**

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం,సామాజికంగా వెనుకబడిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధికోసం తపించి,సమాజంలోని మనువాదాన్ని కడిగేసి, మానవత్వపు మమకారాన్ని చూపిన మహానీయుడు బాబా సాహేబ్ అంబేద్కర్ అని ఆయన ఆశయాలు కోనసాగించాలని ఎమ్మెల్యే తాటిపర్తి



చంద్రశేఖర్ అన్నారు.సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా పార్టి కార్యలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి,పార్టి నాయకులతో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం బాలికల వసతి గృహంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గోని ప్రసంగించారు.విధ్యార్ధిని విధ్యార్ధులు అంబేద్కర్ మహాశయుడి అందించిన విధ్యా హక్కులను అనుభవించాలని,విధ్యాలో రాణించాలని అన్నారు. నేడు మనం అనుబవిస్తున్నా స్వేచ్ఛా,స్వాతంత్ర్యం అంబేద్కర్ అందించిన వరమని,అందుకో దండాలు బాబా అంబేద్కరా అంటు అందరు ఆయనను కీర్తించాలని అన్నారు.రెండు సంవత్సరాల 18 నెలల 13 రోజులపాటు కష్టించి రచించిన రాజ్యాంగం మన దేశానికే దిక్సూచి అని అన్నారు.నేడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగ విలువలను స్వార్ధ రాజకీయ నాయకులు కాలరాస్తున్నారని,రాజ్యాంగంలోని ప్రాధమిక సూత్రాలకు అమలు చేయడం లేదని అన్నారు.అంబేద్కర్ ఆశయసాధనకోసం అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి, జాల్లా వైషస్సాఆర్ సిపి నాయకులు ఒంగోలు మూర్తిరెడ్డి,యంపిపి దొంతాకిరణ్ గౌడ్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

### సిఐ మేడ శ్రీనివాసరావు

### - విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### - మండవమురళీకృష్ణ



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 14**

జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఒంగోలు సంతపేటలోని డిఆర్ ఎం ఎం మున్సిపల్ హై స్కూల్ నందు గత మూడు రోజులుగా జరిగిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. జై భీమ్ ఫౌండేషన్ సెక్రెటరీ చిక్కాల కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ఒంగోలు టూ టౌన్ సీఐ మేడ శ్రీనివాసరావు మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాకూడదని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయానికి అనుగుణంగా నేటి యువత చదువులో బాగా రాణించాలని కోరారు. సూర్యశ్రీ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు చేశారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ సుబ్బారావు, ఎంఈఓ నాగేంద్ర వదన్, అసిస్ట్ డిప్యూటీ డైరెక్టర్ వడ్డెంపూడిసుజాత రావు,సినీ నటులు బీసీ సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షులు దన్నారపు మస్తాన్ రావు, సూర్య శ్రీ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్, ఏజే సొల్యూషన్ డైరెక్టర్ ప్రియా, పర్రె వెంకట్రావు, వై మల్లికార్జున రావు, పి ఈ టి. టీచర్ అశోక్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ అమెడ్మేంట్ బిల్లు అమోదం దుర్మార్గం

### ముస్లీం యూత్ సొసైటి ఆధ్వర్యంలో నిరసన





**ఆర్ సి ఇన్ చార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఏఫ్రియల్ 14**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని, ముస్లింం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో వక్ఫ అమెండ్మెంట్ 2025 ఆమోదం పొందిన బిల్లును వ్యతిరేకిస్తూ, పట్టణంలోని అంబేద్కర్ బొమ్మ వద్ద శాంతియుత నిరసన చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్గహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతు భారత రాజ్యాంగం ఆర్టికల్ 26, 28 ద్వారా పొందిన ముస్లిం సమాజం మత స్వేచ్ఛ హక్కును హరిస్తూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ అమెండ్మెంట్ బిల్లును ఆమోదం చేయడం జరిగిందని,ముస్లిం సమాజానికి నిరుపేద ముస్లింల అభివృద్ధి కోసం కేటాయించిన వక్ఫ్ ఆస్తులను ఈ విధంగా నల్ల చట్టాల ద్వారా హరించడం చాలా దారుణమని, ఈ నల్ల చట్టాలను వెంటనే ఎత్తివేయాలని ముస్లిం సమాజానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు చెన్నయ్య , కృష్ణ గౌడ్, బీసీ నాయకులు బి వెంకటేశ్వర్లు, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు గుమ్మా రాజయ్య, మైనారిటీ నాయకులు షేక్ సత్తార్, షేక్ ఆరిఫ్, సయ్యద్ ముక్తియార్, షేక్ బాషా, షేక్ షరీఫ్,పాల్గోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భారతదేశంలో అందరూ సమానంగా సమానత్వంగా మత స్వేచ్ఛని హక్కులను కలిగి ఉండే విధంగా రాజ్యాంగాన్ని రచించాలని కోనియారు.

# ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం నందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి జయంతి







**మార్కాపురం ఆర్సి ఇంచార్జ్ ,పెన్ పవర్ ఏప్రిల్ 14:**

సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు తెలియజేసిన మార్కాపురం నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ కందుల నారాయణ రెడ్డి మరియు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ అనంతరం ఇమ్మడి కాశీనాథ్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, మార్కాపురం మార్కెట్ యార్డు చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, బిజెపి మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పి.వి.కృష్ణారావు, జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, విజయరావు నరసింహారావు, బెల్లంకొండ గోపి, బట్టగిరి మురళి, న్యాయవాది రవీంద్ర, కంబం వెంకట రమణ, జనసేన మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఉలవపాడు మండల వైసీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళులు




**ఉలవపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 14:**

భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన ఉలవపాడులోని అంబేద్కర్ విగ్రహానికి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగడంలో కృషి చేసిన ప్రతి ఒక్కరికీ మండల వైసీపీ తరుపున మండల పార్టీ అధ్యక్షులు పోతురాజు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిస్ అండ్ పెన్షర్ల వింగ్ అధ్యక్షులు యం.అదాం, ఎస్సీ సెల్ నాయకులు కె.శ్రీనివాసులు, ఎ.బ్రహ్మయ్య, జెసియస్ కన్వీనర్ వై.ధనకోటి, నియోజకవర్గ ముస్లీం నాయుకులు యస్.డి ఫజిల్, యూత్ నాయకులు యన్.నవీన్, మండల నాయకులు జాలరావు, వి.రమేష్ వర్మ, జె.అనురాధ యం.సుబ్బారావు, సిహెచ్.శ్రీను, యస్.కె దస్తగిరి, యస్.డి సుల్తాన్, యస్.సుధాకర్, ఆర్.శివ, కె.వెంకటేశ్వర్లు, యం.సుమన్, వై.మాదవ, తదితర వైయస్సార్ కాంగ్రెస్ పార్టి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి - షేక్ మహ్మద్ బాష




**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 14**

భారత ఆధునిక చరిత్రలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంస్కర్తగా, రాజకీయవేత్తగా, తత్వవేత్తగా, భారత రాజ్యాంగ నిర్మాతగా చేసిన సేవలు అజరామరం అని అంబేద్కర్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ నాయకులు షేక్ మహ్మద్ బాష అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మార్టూరులోని గన్నవరం రోడ్లో ఘనంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి. సంఘం నాయకులు వెంకటేశ్వర్లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు సుజాత, జరీనా, సాజిదా, తస్లీమా నస్రీన్ మరియు అంబేద్కర్ జ్ఞాన సొసైటీ అధ్యక్షులు మైలా. చిన్న నాగేశ్వరరావు, చిట్టి మాల కాంతారావు, యేసురత్నం, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు గొట్టిపాటి.పవన్ కుల నిర్మూలన ఉద్యమం నాయకులు పి ఇశ్రాయేలు, ఎం.చంద్రయ్య, రమేష్, విజయ్, టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు ఖాజా, పఠాన్.బాబు, నాగూర్, మధు, చీరాల.కాలేషా తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో దోపిడీ దొంగలు

## కాకీలు మాత్రం వారి పనిలో వాళ్ళున్నారు



**కందుకూరు పెన్ పవర్,ఏప్రిల్ 14**

పట్టణంలోని వాసవి నగర్ లో గత రాత్రి అంతర్రాష్ట్ర దొంగల ముఠా ఓ ఇంట్లోకి చొరబడ్డారు. 15 సవర్ల బంగారం, 6 కేజీల వెండి, మూడు లక్షల నగదును అపహరించుకు వెళ్ళినట్టు తెలుస్తుంది. చాలా రోజుల తర్వాత కందుకూరు పట్టణంలో మళ్లీ దోపిడీ దొంగల కదలికలు మొదలయ్యాయి. రోజు మార్చి రోజు దొంగతనం జరిగిన గత పరిస్థితులు పట్టణంలో పునరావృతం అవుతాయనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.దీనికి కారణం లేకపోలేదని.. పట్టణంలో పోలీసింగ్ వ్యవస్థ దారుణంగా ఉందని.. కందుకూరు పోలీసులు సివిల్ సెటిల్మెంట్ లు, శ్రమలేని ఆదాయ మార్గాలు, మామూలు మత్తు తప్ప ఇతర విషయాల్లో యాక్టివ్ గా లేరని స్థానిక ప్రజల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతం పోలీసులతో పోల్చి ప్రస్తుత పోలీసుల పనితీరును ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారు. ఇప్పుడు కాకీలు ప్రజలతో పూర్తిగా సంభందాలు లేకుండా పని చేస్తున్నారని అంటున్నారు. సామాన్య ప్రజలు ఠాణా మెట్లు ఎక్కాలంటేనే మూడు జేబులు నిండుకుని వెళ్ళాల్సిన పరిస్థితి కందుకూరులో ఉందని చెబుతున్నారు. స్టేషనుకు వచ్చిన వారి పట్ల దురుసుగా ఉంటూ నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి నాయకులు కాకీలను మందలిస్తున్నా లెక్కలేకుండా వారిపనిలో వారు ఉన్నారని తెలుస్తుంది. ఉంటే ఉంటాం పోతే పోతాం అన్నట్టు మామూళ్ళు కూడా ఫోన్ పే చేయించుకునే పరిస్థితికి బరితెగిస్తున్నారని సమాచారం.ఇకనైనా జిల్లా పోలీసు యంత్రాంగం కందుకూరు కాకీల పై దృష్టి పెట్టాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# అసమానతలు లేనిసమాజం కోసం అంబేద్కర్ అనునిత్యం పరితపించారు

### అంబేద్కర్ కు నివాళులు అర్పించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 14**

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గిద్దలూరు పట్టణం లోని గిద్దలూరు-నంద్యాల రోడ్డులోని ఆ మహానీయుని విగ్రహానికి పూల మాలాలంకృతుని చేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా అశోకరెడ్డి మాట్లాడుతూ భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని, భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమన్నారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని, అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నేతలు తదితరులు పాల్గోన్నారు.

# పొదిలి వెలుగు కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 14**

స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం నాడు అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కార్యాలయంలో ఉంచిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం గోపాలకృష్ణ, సీసీలు రాజయ్య, కృష్ణారెడ్డి, అకౌంటెంట్ శ్రీదేవి తోపాటు మహిళా సమాఖ్య అధ్యక్షురాలు షేక్ మెహరున్నీసా తదితరులు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుల్లలచెరువు ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**పుల్లల చెరువు పెన్ పవర్ ఏప్రిల్ 14**



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరి హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచిపోయారని మార్కాపురం ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని పుల్లలచెరువు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో పుల్లలచెరువులోని బస్టాండ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్బంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఎల్ రాములు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్త గా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన సేవలు రాజ్యాంగబద్ధంగా దేశ ప్రజలు సుఖ సంతోషాలతో నిలవడానికి కారణంగా నిలిచాయన్నారు. కడు పేదరికంలో జన్మించి కొలంబియా , లండన్ వంటి దేశాలలో ఉన్న విశ్వవిద్యాలయాలలో విద్యను అభ్యసించి భారత దేశపు తొలి న్యాయ మంత్రిగా ఆయన మరువలేని సేవలను అందించారన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన చిన్ననాటి నుంచి పోరాట బాటను పట్టారన్నారు. సర్పంచ్ ఓబులేష్ మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు తన రాజ్యాంగం మాత్రమే దిక్సూచిగా నిలవగలదని నమ్మిన ఆయన దేశ గమనానికి మంచి బాటలు వేశారన్నారన్నారు. రాజ్యాంగ రూపకర్తగా అంబేద్కర్ దేశ ప్రజలలో చెరగని ముద్రను వేసుకున్నారన్నారు. అటువంటి మహానుభావుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.ముందుగా అంబేద్కర్ కాలనీ నుండి బస్టాండ్ వరకూ యువత అంబేద్కర్ డిజే పాటలతో సందడిగా విగ్రహం వద్దకు చేరుకున్నారు.కార్యక్రమం అనంతరం అన్నదానం నిర్వహించారు.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు హనుమంతరావు, ఎంపీటిసి రాధాకృష్ణ, ఇదెమ్మ యాదవ్, వైసీపీ జిల్లా నాయకులు రఘు, దినేష్ యాదవ్,జనసేన నాయకులు బుజ్జి, బీజేపీ నాయకులు మల్లిఖార్జున రావు,సిపిఐ నాయకులు గురునాధం, నియోజకవర్గ మాలల ఐక్యవేదిక అధ్యక్షులు ఎలిసెల కోటేశ్వరరావు, గుమ్మడి శ్రీనివాసరావు, యూత్ నాయకులు గుంటి శ్రీను, బాలకృష్ణ, రాము, అంజిబాబు, వెంకటేశ్వర్లు, దారా శ్రీను, ఎలిసెల ఏడుకొండలు, దానియేలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోధిసత్వుని జయంతి కార్యక్రమం








**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 14:**
బోధిసత్వ, ఆధునిక భారత రాజ్యాంగ మార్గదర్శకులు, దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కందుకూరు పట్టణంలో ఏ ఏ డి అసోసియేషన్ , జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ , దమ్మచక్ర ఫౌండేషన్ , ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీలు దళిత బహుజన విద్యార్థి ఉద్యోగ ఉపాధ్యాయ మహిళ సంఘాలు, అంబేద్కర్ యూత్ అసోసియేషన్లు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారతదేశానికి అంబేద్కర్డు అందించిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమానికి ఏ.ఏ.డి.అధ్యక్షులు శీలం సుధీర్, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్, దమ్మ చక్ర ఫౌండేషన్ అధ్యక్షులు గాంద్ల హరి ప్రసాదు, ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఏ ఏ డి అసోసియేషన్ ఉపాధ్యక్షులు చనమాల కోటేశ్వరరావు సమన్వయకర్తగా వ్యవహరించి కార్యక్రమాలు నిర్వహించారు. ఏ ఏ డి అసోసియేషన్ గౌరవాధ్యక్షులు గేరా చిరంజీవి, చనమాల వెంకటేశ్వర్లు, చెన్నయ్య, పొనుగోటి ప్రభాకర్, మల్లికార్జున,దమ్ము థామస్, పి.కోటేశ్వరరావు, మిడిసల మాధవరావు, గేరా సంగ్రామ్ బృందావనం ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకురాలు కట్టా సుచరిత, పొనుగోటి మౌనిక, సిహెచ్ శారదాదేవి, శీలం శారద కృష్ణ లీల, జై కృష్ణ చైతన్య , ఎస్ కావ్య. బృందావనం అంబేద్కర్ యూత్ శ్రీమిత్, దీపక్, రాహుల్, రింకు, . మణిదీప్, నరేష్, బాలు. ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.కళ్యాణ భారతీ అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శేషయ్య, ఇనకొల్లు మస్తానయ్య , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోకల కొండయ్య, షేక్ రఫీ, దేవరకొండ ఆదిలక్ష్మి, రావులకొల్లు బ్రహ్మానందం, వల్లూరి కోటేశ్వరరావు, గణేశం గంగిరెడ్డి,షేక్ రహీం, మాజీ కౌన్సిలర్లు గేరామనోహర్, రేణమాల.అయ్యన్న షేక్ బికారి, షేక్ అబ్దుల్ కలాం, ముస్లిం ఐక్యవేదిక నాయకులు సయ్యద్ ఉస్మాన్, షేక్ ఖాజా హుస్సేన్, ముస్లిం డెవలప్మెంట్ నాయకులు షేక్ సంధానీ భాష బహుజన టీచర్స్ అసోసియేషన్ నాయకులు కల్లగుంట మోహన్ రావు, షేక్ అబ్దుల్లా, కేశవరావు, ఎంఈఓ బండి గోవిందయ్య, జిల్లా ఆఫీసర్ దారా.మాల కొండయ్య, భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు పి మాల కొండయ్య, బూసి సురేషు, వై ఆనందమోహన్, యుటిఎఫ్ నాయకులు ఎం కోటేశ్వరరావు, ఎస్ టి యు నాయకులు జి మోహన్రావు, రాడికల్ పార్టీ రాష్ట్ర నాయకులు బెజవాడ కొండయ్య, ఎస్సీ. యస్.టి.టీచర్స్ అసోసియేషన్ నాయకులు దార్ల జయరావు, మాల్యాద్రి , యాదవ ఉద్యోగ సంఘం నాయకులు, ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం నాయకులు షేక్ మున్వర్ సుల్తాన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహిళా నాయకురాలు, భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం వరప్రసాద్, జిల్లా నాయకులు వైకుంఠం జొన్నాదుల రాఘవయ్య, డాక్టర్ తన్నీరు మల్లికార్జున, స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లేశ్వరరావు, సుదర్శి. శ్యామ్, చనమాల శ్రీధర్, పాలేటి కోటేశ్వరరావు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, చిలకపాటి మధు,ఎమ్మార్పీఎస్, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు డి.బిక్షాలు ,వర్ల దేవదాసు, కత్తి ఐజాక్ , జలదంకి నర్సింగరావు, జాన్ విలియం, బాంసెఫ్ నాయకులు వెంకట్రావు, పి మాధవరావు న్యాయవాదులు పోకూరి కోటయ్య, టి తిరుమలరావు , దారా మాధవరావు, కందుకూరు అభివృద్ధి మండలి నాయకులు తోకల వెంకటేశ్వర్లు, దూబగుంట అంబేద్కర్ అసోసియేషన్ నాయకులు పల్నాటి చెన్నయ్య, హరిబాబు, శ్రీరామ కాలనీ జై భీమ్ యూత్ అసోసియేషన్ యువకులు శ్యామ్ శామల, శ్రీనగర్ కాలనీ అంబేద్కర్ అసోసియేషన్ నాయకులు శ్రీను, మల్లికార్జున,సుబ్బారావు, గంటనపల్లి సూర్యనారాయణ, ఎమ్మార్పీఎస్ నాయకుడు గౌడపేరు కృష్ణ, ఓగూరు అంబేద్కర్ నాయకులు దగ్గుమాటి. శింగయ్య, తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని రిటైర్డ్ డి.ఈ చెక్కా.సింగయ్య ఆవిష్కరించారు, సింగరాయకొండ బుద్ధ విహార ట్రస్ట్ ఆధ్వర్యంలో జరగనున్న దమ్మ అశోక జయంతి పోస్టర్ను ఆవిష్కరించారు. కళాకారులు ఆలపించిన అంబేద్కర్ ప్రబోధ గీతాలు సబికులను విశేషంగా ఆకర్షించాయి. అనంతరం బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదినం సందర్భంగా భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు





**కందుకూరు పెన్ పవర్,ఏప్రిల్ 14**
మండలంలోని కొండికందుకూరు సచివాలయంలో నిత్య సమరశీలి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి మహనీయులను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని, అలాంటి మహనీయుల ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రతి ఒక్కరు అడుగులు వేయాలని కోరారు. అనంతరం సచివాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఘట్టమనేని రాంబాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ సాగర్ , డిజిటల్ అసిస్టెంట్ చారి, ఏఎన్ఎం సుమాంజలి,, వీఆర్ఏ కోటేశ్వరరావు,రమాదేవి, దేవదారి మధు, కుమ్మర తిరుపాలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు





**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 14**
మోపాడు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తోకల వెంకటేశ్వర్లు, రావుల రవి, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైసిపి కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి కార్యక్రమం

**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 14**
మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ రచయిత అణగారిన వర్గాలలో సాంఘిక, రాజకీయ, నిత్య సమరశీలి, భారతరత్న డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ గొప్ప యోధుడికి వైసిపి నాయకులు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి,షేక్ రఫీ, రేనమల అయ్యన్న, రావులకొల్లు బ్రహ్మానందం, వల్లూరు కోటేశ్వరరావు, షేక్ రహీం,వెంకటేశ్వర్లు, ఇశ్రాయేలు, ఆదిలక్ష్మి, ధరణి, బికారి, ఉచ్చులూరి రవీంద్ర, శ్రీరామ కుమారస్వామి, షేక్ అబ్దుల్ కలాం,లక్ష్మీ, ఖాజా హుస్సేన్, షేక్ బాబు, నర్సారెడ్డి, మల్లెబోయిన శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.






## కోలాహలంగా శ్రీ గౌతమ్ వార్షికోత్సవ వేడుకలు

### సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించిన విద్యార్థులు -అంబరాన్నంటిన సంబరాలు








**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 14:**
పట్టణంలోని శ్రీ గౌతమ్ ఐఐటి ఒలంపియాడ్ పాఠశాల 18వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం కోలాహలంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. పాఠశాల చైర్మన్ పాలడుగు శ్రీనివాసులు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల భవితవ్యం కొరకు అవసరమైన కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నామని, దీనిలో భాగంగా వచ్చే విద్యా సంవత్సరం నుండి ఒలంపియాడ్ ప్రోగ్రాం ప్రవేశపెడుతున్నామని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఎలా ఉండాలో తెలియజేస్తూ సెల్ ఫోన్, టీవీ మహమ్మారి నుండి రక్షించాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాల కరస్పాండెంట్ మద్దిరాల మాలకొండయ్య మాట్లాడుతూ పట్టుదల కృషి ఉంటే ఎలాంటి ఉన్నత శిఖరాలైన సునాయాసంగా అధిరోహించవచ్చని సూచించారు. పిల్లలకు ఇంటి వద్ద నైతిక విలువలు నేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పాఠశాల డైరెక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలతో కూడిన బోధనకు పెద్దపీట చేస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పాఠశాలలో విద్యా బోధన చేపట్టి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక విభాగం, క్రీడల్లో రాణిస్తున్నారని తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కమ్యూనికేషన్ ఇంగ్లీష్ సిబ్బంది విద్యార్థులచే చేయించిన ప్రోగ్రాం అందరినీ ఆకట్టుకున్నది. అలాగే విద్యార్థినీ, విద్యార్థులు ఆటపాటలు, నృత్యాలు మరియు కోలాటంతో వచ్చిన ప్రేక్షకులను ఆనంద పరవశంతో ఊగిపోయేలా చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్ మిత్రులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటూరి చేతుల మీదుగా ల్యాప్ టాప్, ట్యాబ్ బహుమతులు అందజేత



**కందుకూరు పెన్ పవర్,ఏప్రిల్ 14**
పట్టణంలోని కోటారెడ్డి నగర్ వద్ద గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు జరిగిన కాంపిటేటివ్ పరీక్షల్లో ఐ ఎన్ టి ఎస్ ఓ లెవెల్ టు లో 4వ తరగతి విద్యార్థిని దగ్గు జన్య శ్రీ గ్రాండ్ బహుమతిగా ల్యాప్ టాప్ ను, ఒలంపియాడ్ బ్యాచ్ 8 తరగతి చదువుతున్న కోటి చెల్సియా హర్షల్ మొదటి బహుమతి ట్యాబ్ ను శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యం ప్రకటించింది. సోమవారం ఉదయం కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా స్కూల్ యాజమాన్యం అత్యుత్తమ ప్రదర్శన విద్యార్థులకు దగ్గు జన్య శ్రీ కు గ్రాండ్ బహుమతి గా ల్యాప్ టాప్ కోటి చెల్సియా హర్షల్ ట్యాబ్ ను అందజేశారు.ఎమ్మెల్యే అత్యుత్తమ ప్రదర్శన కనపరిచిన విద్యార్థులను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువుల్లోనూ అలానే ప్రతిభ కనబర్చాలి. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. విజేతలకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ప్రిన్సిపాల్ బి. సురేష్, వై అనిల్ కుమార్, జి. శ్రీనివాసరావు జి. బ్రహ్మయ్య తన్నీరు శివయ్య, హాజరత్తయ్య, పి సాయి శ్రీ, సురేష్ నాయుడు విద్యార్థుల తల్లిదండ్రులు టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు..

## శ్రీ సీతా రాముల స్వామి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**కందుకూరు పెన్ పవర్,ఏప్రిల్ 14:**
పట్టణంలోని పెద్ద బజారులో గల శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో సోమవారం నిర్వహించిన శ్రీ సీతారామస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో ముఖ్య అతిథులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి ఆలయ కమిటీ ప్రెసిడెంట్ మురారిశెట్టి వెంకట సుబ్బారావు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు ప్రజలు సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరజీవి 125వ జయంతి ఉత్సవానికి ఎమ్మెల్యే ఇంటూరిని ఆహ్వానించిన ఆర్యవైశ్యులు

**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 14**
కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం కందుకూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం కనిగిరి ఎంబీఆర్ కళ్యాణ మండపం నిర్వహిస్తున్న అమరజీ శ్రీ పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి ఉత్సవాలకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమరజీవి త్యాగ ఫలితంగా తెలుగు రాష్ట్రం ఏర్పడిందని వారిని స్మరించుకోవడం అందరి కర్తవ్యం అన్నారు. ఇలాంటి త్యాగమూర్తుల త్యాగాలను ప్రజలకు గుర్తు చేస్తూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించటం ఎంతో గర్వంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో హరిణి ప్రజా వైద్యశాల డాక్టర్ తన్నీరు మల్లికార్జున రావు, ఆర్యవైశ్య నాయకులు మురారి శెట్టి సుధీర్ కుమార్, డాక్టర్ చెక్కా వెంకట కేశవరావు, తాతా లక్ష్మీనారాయణ, కోటా కిషోర్ బాబు, బొగ్గవరపు సత్యనారాయణ, ఇస్కాల మధు, కంకణాల వెంకటేశ్వర్లు, కీర్తి సెల్ శ్రీను, వేమూరి సుధాకర్, మురారి శెట్టి వెంకటేష్, రాజా, శ్రీను తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# తీగలేరు కాలవను చిన్న కండ్లేరు వరకు పొడిగించాలి...





**పుల్లలచెరువు పెన్ పవర్ ఏప్రిల్ 14**

తీగలేరు కాలువను పుల్లలచెరువు చిన్న కండ్లేరు రిజర్వాయర్ వరకు పొడిగించాలని సిపిఐ మండల కార్యదర్శి గురునాథం పోస్ట్ కార్డు ఉద్యమం పుల్లల చెరువు మండలం గంగవరం గ్రామంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ పరిధిలో గల తీగలేరు కాలవను పుల్లల చెరువులో ఉన్న చిన్న కండ్లేరు చెరువు వరకు నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పోస్టు కార్డు ద్వారా సమస్యను తెలియజేశారు.తీగలేరు కాలవను పుల్లల చెరువులో ఉన్న చిన్న కండ్లేరు చెరువు వరకు విస్తరించి, నిధులు విడుదల చేసి పనులు చేపట్టాలని, సాగు, త్రాగునీరు కోసం కరువు కోరలు నుండి మండల ప్రజలను విముక్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రైతులంతా కలిసి ప్రభుత్వానికి పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా, మరియు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.జిల్లాలో పుల్లలచెరువు మండలాన్ని అధికారంలో ఉన్న పార్టీలు పట్టించుకోకపోవడంతో, ఇటు తాగు, సాగునీరు లేక పూర్తిగా వెనుకబడి పోయిందన్నారు. టి5 ఛానల్ యర్రగొండపాలెం వరకు వచ్చి ఆగిపోయిన నేపథ్యంలో దానిని పుల్లలచెరువు మండలం చిన్న కండ్లేరు వరకు పొడిగించాలని అనేక ఆందోళనలు జరిగాయని అన్నారు.మండలంలో సర్వే జరపి పుల్లల చెరువు మండలంలో ఉన్న చిన్న కండ్లేరుకు పూర్తి చెయ్యాలని అన్నారు.గత అయిదు సంవత్సరాలు వైసిపి అధికారంలో ఉన్నా ఈ అంశాన్ని పట్టించుకున్న నాధుడు లేడని ఆయన విమర్శించారు.యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి ఎరీక్షన్ చిన్న కాండ్లేరుకు అవసరమైన నిధులను సేకరించి పూర్తి చేయడానికి కృషి చేయాలని ఆయన కోరారు.రైతులు ఉద్యమించి సాధించుకోకపోతే పూర్తిగా ఎడారిగా మారి ప్రమాదం ఉందన్నారు. చిన్న కండ్లేరు సాధించేవరకు ఉద్యమాల ఆపమని ప్రభుత్వానికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొర్లకుంట జానకి రఘు,గోపవరపు వెంకట గురునాథం,కుందూరు కోటిరెడ్డి, పంది శ్రీను,యాపర్తి వీర గంగయ్య, సొంటి నాగిరెడ్డి,పంది వీరాంజి, అన్న కోటేశ్వరరావు, గ్రామ ప్రజలు రైతులు పోస్ట్ కార్డు ఉద్యమంలో పాల్గొన్నారు.

## చెనికల వారి నాగర్పమ్మ కొలుపుల్లో పాల్గొన్న దారపనేని



**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 14.**

మండలం లోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలో సోమవారం చెనికల శ్రీనివాసులు, ధర్మపత్ని శ్రీమతి చిన్న ఓబులమ్మ, కుమారులు రవి, సురేష్, రమేష్ కుటుంబ సభ్యులు నాగర్పమ్మ కొలుపులు ఘనంగా నిర్వహించారు. ఈ కొలుపుల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని కొలుపులు నిర్వహిస్తున్న చెనికల శ్రీనివాసులు కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కొలుపుల్లో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్ధన్ రావు, మాజీ ఎంపీటీసీలు చెనికల పెదమాల కొండయ్య, వెంగమ్మ, ఆదిత్య కాలేజీల కరస్పాండెంట్ గడ్డం వెంకటరత్నం, చెనికల చిన్న మాల కొండయ్య, దారపనేని కృష్ణ, రాజేంద్రప్రసాద్, నరసింహనాయుడు, యరసింగ్ వెంకటేశ్వర్లు, రాయుడు, మిరియం సుబ్బరాయుడు, మానం మల్లికార్జున రావు, చెనికల మనోజ్, నాగేశ్వరరావు, మల్లికార్జున, కృష్ణ, మహేష్ బాబు,చెనికల వారి కుటుంబ సభ్యులు, మానం వారి కుటుంబ సభ్యులు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. నాగర్పమ్మ దేవస్థానంలో కొలుపుల్లో పాల్గొన్న భక్తులకు చెనికల శ్రీనివాసులు కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## నంది వస్త్రాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని



**పామూరు, పెన్ పవర్ ఏప్రిల్ 14.**

పట్టణంలో నగర కంటి విమల, నగర కంటి సుబ్బారావు, నగర కంటి సుబ్రహ్మణ్యం నూతనంగా ప్రారంభించిన నంది వస్త్రాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారాపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొని నంది వస్త్రాలయం ప్రోప్రైటర్లను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా దారపనేని, బైరెడ్డి మాట్లాడుతూ తమకు అత్యంత సన్నిహితులైన నగర కంటి వారు నూతన వ్యాపారాన్ని పామూరులో ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. వారి వ్యాపారాభివృద్ధి దేదీప్యమానంగా వెలువందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్దన్ రావు, కృష్ణ, బాలాజీ జ్యువెలర్స్ అధినేత గుత్తి వెంకటరాజా, ఏపీవో నాగార్జునసాగర్, మిరియం సుబ్బరాయుడు ప్రోపరేటర్స్ నగరికంటి వారికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## సి.యస్.పురంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే




**చంద్రశేఖరపురం,పెన్ పవర్ ఏప్రిల్ 14**

చంద్రశేఖరపురం పట్టణంలోని బస్టాండ్ సెంటర్ నందు వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు టిడిపి మండల పార్టీ నాయకుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజుకు రోజుకు పెరిగిపోతున్నదని, నిత్యము చుట్టుపక్కల గ్రామాల నుండి సిఎస్పురం లకు వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని, వారి చల్లటి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఉపయోగపడతాయని అన్నారు. సిఎస్పురంలో మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయుటకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన వెంకట రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు, మండల టిడిపి నాయకులు యన్. సి. మాల కొండయ్య, సిఎస్పురం సర్పంచ్ శ్రీరామ్ పద్మావతి, ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య, బోయళ్ల నారాయణరెడ్డి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రమణయ్య, వెంకటేశ్వర్లు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మోటారు బైకులు డీ -ఒకరు మృతి

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 14**

గిద్దలూరు సమీపంలో గిద్దలూరు - ముండ్లపాడు రోడ్డులోగల పెట్రోల్ బంకు వద్ద రెండు మోటారు సైకిళ్లు ఎదురెదురుగా డీ కొనటం తో ఒక వ్యక్తి బలమైనగాయాలై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. మృతుడు వైఎస్సార్ కడప జిల్లా వాసిగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సివుంది పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఘనంగా జరిగిన అంబేద్కర్ జయంతి




**దొనకొండ ఏప్రిల్ 14 పెన్ పవర్**

మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దొనకొండ మూడు రోడ్డుల కూడలిలో అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా అంబేద్కర్ బొమ్మకు దొనకొండ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎర్రగుంట్ల ప్రభాకర్ పూలమాల వేయడం జరిగింది ఈ కార్యక్రమానికి సిఐటియు మండల అధ్యక్షులు , కుందుర్తి చిన్న నరసింహులు అధ్యక్షత వహించారు. సిపిఎం మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య మాట్లాడుతూ ఈరోజు అసమానతులు లేని సమాజం కోసం అనునిత్యము పరితపించిన మహానేత భారత రాజ్యాంగ ప్రయాణం పోసిన మహా మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. భారతదేశ తొలి న్యాయ శాఖ మంత్రి. భావితరాలకు స్ఫూర్తి దాత అపర మేధావి అణగారి వర్గాలకు దారి చూపిన వేగభారతదేశ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా చిరుపల్లి.అంజయ్య మాట్లాడుతూ . బాబా సాహెబ్ అంబేద్కర్ అని కూడా పిలవబడే బీమ్ రావు రామోజీ అంబేద్కర్ భారత రాజ్యాంగం పితామహుడిగా ప్రసిద్ధి చెందారు. ఒకానొక సమయంలో అంటరానితనము పేరుతో అట్టడుగు వర్గాల, కులాల ప్రజల పరిస్థితి చాలా దారుణంగా ఉండేది. అలాంటి సమయంలో ఒక విప్లవ వీరుడు పుట్టుకొచ్చాడు. అప్పటివరకు మూగబోయిన అణగారిన ప్రజలకు ఆదర్శవంతుడు అయిన బిఆర్ అంబేద్కర్ భారతీయ సమాజంలో దళిత హక్కుల కోసం సామాజికంగా వెనకబడిన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన గొప్ప కార్యకర్త మరియు సంఘసంస్కర్త. ఏప్రిల్ 14 1891 సంవత్సరంలో రాంజీ మలోజి సక్పాల్ మరియు బీమా భాయ్ దంపతులకు అంబేద్కర్ గారు జన్మించారు. ఈయన మధ్యప్రదేశ్లోని మావు గ్రామంలో మహార్ కులంలో జన్మించారు. అప్పట్లో ఈ కులము అంటరాని కులముగా ఉండేది. ఆ దంపతులకు ఈయన 14వ సంతానము అంబేద్కర్ గారి పూర్తి పేరు భీమారావు రాంజీ అంబేద్కర్ ఆయన తండ్రి బ్రిటిష్ ఆర్మీలో సేవకుడిగా పని చేశారు అంబేద్కర్ రెండు ఏండ్ల వయసులో ఉన్నప్పుడే అంబేద్కర్ తండ్రి తన వృత్తి నుండి అయ్యారు మరియు కుటుంబం మొత్తం ముంబై మహా మార్చారు అక్కడ మరో చిన్న ఉద్యోగం చేశారు.అంబేద్కర్ ఆరు సంవత్సరాలు వయసులో వచ్చినప్పటికీ ఆయన తల్లి చనిపోయింది. ఆ సమయంలో 14 మందిలో ముగ్గురు అబ్బాయిలు మరియు ఇద్దరు కుమార్తెలు మాత్రమే మిగిలారు. దళితుడైన అంబేద్కర్ కు చిన్నప్పటినుంచి అనేక వేధింపులకు గురి అయ్యాడు.ఎక్కడికి వెళ్ళినా కులం ఆధారంగా వివక్షను అంబేద్కర్ ఎదుర్కొన్నారు. అయితే చదువు విషయంలో మాత్రం అంబేద్కర్ ముందుండేవారు. కృష్ణాజీ అంబేద్కర్ ఉపాధ్యాయులకు అంబేద్కర్ అంటే చాలా ఇష్టము. అంబేద్కర్ ఇంటి పేరు గతంలో అంబావనేకర్. అయితే శిక్షకుడు అంబేద్కర్ని ఇష్టపడి అతని పేరు నుండి అంబేద్కర్ గా మార్చాడు. అప్పటినుండి అతని పేరు బి.ఆర్ అంబేద్కర్ గా మార్చబడింది. 1897వ సంవత్సరంలో ఎస్ ఎల్ సి నీ. స్టోర్ హై స్కూల్లో అతను తన విద్యను ముగించాడు.ఆ రోజుల్లో మెట్రిక్ లెసన్ పూర్తి చేయడం. దళితుడికి పెద్ద విజయము అందులో భాగంగా అతని భవిష్యత్తు చదువుకు అధికంగా చేయనితిచ్చేందుకు పలువు ముందుకు వచ్చారు. కానీ తన చదువును కొనసాగించక ముందే అంబేద్కర్ తన 17 సంవత్సరముల వయసులో 9 సంవత్సరాల బాలికైన. రమాబాయిని వివాహం చేసుకున్నారు. బరోడా మహారాజు సాయాజ్ నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేసేవారు అని తెలుసుకొని. అలా బరోడా స్థావరం నుంచి వచ్చే స్కాలర్ తో పంతం 12 నాటి ముంబై యూనివర్సిటీ నుండి ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్ డిగ్రీ పట్టా పొందారు. తర్వాత అంబేద్కర్ గారు అదే బరోడా ఇన్ని ఉద్యోగం దక్కించుకున్నారు. కానీ అంబేద్కర్ గారికి ఉన్నత చదువులు చదువుకోవాలని కోరిక ఉండేది దీని గురించి ఆయన మహారాజుకి చెబితే ఆయన విషయాన్ని ఒప్పుకున్నారు. కానీ ఒక షరతు పెట్టారు అది ఏమిటంటే విదేశాల్లో చదువు పూర్తయ్యాక భారతదేశం వచ్చిన తర్వాత బరోడా సంస్థలోని 10 సంవత్సరాలు పని చేయవలసి ఉంటుంది అని మహరాజ్ షరతు పెట్టారు దీనికే అంబేద్కర్ ఒప్పుకున్నారు అలా భరోడా సంస్థానం నుంచి వచ్చే స్కాలర్షిప్తో 1913లో అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీలో చేరాడు.అప్పుడు అంబేద్కర్ అమెరికాలో స్వేచ్ఛ అంటే ఏమిటో మొదటిసారిగా చూశారు. ఎందుకంటే అమెరికాలో కుల జాతి వివక్ష భారతదేశంలో ఉన్నట్లు అమెరికాలో ఉండేది కాదు. అప్పట్లో అమెరికాలో అందరికీ సమానమైన గౌరవం కూడా దక్కేది మరియు అవకాశాలు కూడా దక్కేవి. అక్కడ యూనివర్సిటీలో అంబేద్కర్ గారు పి జి., పి హెచ్ డి పూర్తి చేశారు. ఆ తర్వాత 1916 లో స్కూలు ఆఫ్ ఎకనామిక్స్ లో చేరారు అక్కడ ఎనిమిది సంవత్సరాల పూర్తి చేయవలసి చదువును కేవలం రెండు సంవత్సరాలు మూడు నెలలు పూర్తి చేశారు. అందుకోసం అంబేద్కర్ సమయాన్ని వృధా చేయకుండా లైబ్రరీలో ఉండి అన్ని పుస్తకాలు క్రమం తప్పకుండా చదివేవారు. అంబేద్కర్ గారు లండన్ యూనివర్సిటీలో చదివేటప్పుడు ఎన్నో అంశాలపై పుస్తకాలు కూడా రాశారు. అక్కడ ఆయనకు డాక్టర్ కూడా లభించింది. కానీ కొంతకాలానికి బరోడా సంస్థానం కేటాయించిన స్కాలర్షిప్ అయిపోయిందని వెంటనే బరోడా సంస్థానంలో ఉద్యోగం చేయమని ఉత్తరం వచ్చింది దాంతో 1917లో అంబేద్కర్ భారతదేశం తిరిగి వచ్చి ఒప్పందం ప్రకారం బరోడా సంస్థలో రక్షణ శాఖ ఉద్యోగంలో చేరాడు. అక్కడ ఆయనకి పెద్ద ఉద్యోగం దొరికినా చిన్న కులస్తులవారు కావడంతో ఆయన కింద పని చేసేవారు ఎవరు గౌరవించేవారు కాదు. ఏదైనా ఒక ఫైలు అతనికి ఇవ్వాలంటే దూరంగా పెట్టేసి లేదా విసిరేసి వచ్చేవారు. గవర్నరు మద్దతుతో బాంబేలో ఒక కళాశాలలో ప్రొఫెసర్ అయ్యారు.ఆ దశగా 1927 కుల వివక్షకు వ్యతిరేక ఉద్యమాలు చేయడం ప్రారంభించారు. దళితుల మహాసభను ఏర్పాటు చేశారు. ఆ సభకు దేశముల నుండి కొన్ని వేల మంది దళితులు తరలివచ్చారు. అప్పటివరకు దళితుల లోని చెరువు నీటిని తాగడానికి అక్కడ ప్రజలు అనుమతించారు కానీ అంబేద్కర్ ఆ సభలో దానికి వ్యతిరేకంగా పోరాడి ఆ చెరువు నీటిని తాగాల అనుమతి వచ్చేలా చేశారు. అప్పటి అప్పటికి అంటే నీళ్లు తాగడానికి అనుమతి వచ్చేసరికి ఆ చెరువు నీరు తాగడానికి అందరూ భయపడే భయపడుతుండే అంబేద్కర్ ధైర్యంగా వెళ్లి చెరువులో నీటిని తాగారు.ఆ ఒక్క సభలో అంబేద్కర్ పేరు దేశమంత మారి మోగిపోయింది. దళితులకు పాఠశాలలో దేవాలయాల్లో ప్రవేశం కల్పించడంలో ఉద్యమాలు ప్రారంభించి విజయం సాధించారు. చదువులు వల్లే ఇంత స్థాయికి చేరుకున్నారు తద్వారా అందరికీ విద్య అందుబాటులో ఉండేలా కృషి చేశారు. కొన్ని రోజుల తర్వాత ముంబైలో బారిష్టర్ గా పనిచేయడం అంబేద్కర్ ప్రారంభించారు. అయితే అంబేద్కర్ భార్య రమాబాయి 1935 లో అనారోగ్యంతో మరణించారు కొంతకాలానికి అతను ముంబైలో ప్రిన్సిపాల్ మరియు న్యాయమూర్తి అయ్యే అవకాశం ఉంది కానీ అతను తిరస్కరించి. రాజకీయాలకు ప్రవేశించారు అతను ఇండిపెండెంట్ లేబర్ పార్టీ మరియు షెడ్యూల్ క్యాస్ట్ ఫెడరేషన్ అనే రెండు రాజకీయ పార్టీలు కూడా స్థాపించారు. అయితే స్వతంత్రం తర్వాత అంబేద్కర్ సెంట్రల్ కౌన్సిల్లో మొదటి న్యాయ మంత్రిగా నియమితులయ్యారు.ఇంకా అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించే అవకాశం లభించింది.భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా ఆయన ఎంపికయ్యారు. అలా మన భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు రాయడం జరిగింది. అంబేద్కర్ వారి బోధహనకు సరించి బౌద్ధమతమై అతను కూడా రచించారు అతను డిసెంబర్ 6 1956 లో కనుమూశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సభ్యులు మేళం సుధాకర్, పురుషోత్తం కాశయ్య, గుడిమెట్ల దావీదు, గుడిమెట్ల తిమోతి, కొండ ఫ్రాన్సిస్, మేళం ఉదయ్ కుమార్, మేళం సంతోష్, వెంకటేశ్వర్లు తదితరులు అంబేద్కర్ బొమ్మకు పూలమాల వేసి నివాళు లర్పించడం జరిగింది.

## ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.

### భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ గా, మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రిగా అంబేద్కర్ అందించిన సేవలు మరువరానివి.


**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 14**

ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అల్లినగరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతోత్సవం పురస్కరించుకొని సోమవారం అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో సోమవారం అంబేద్కర్ జయంతోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు గురుస్వామి తోపాటు ఆ పాఠశాల ఉపాధ్యాయులు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు గురుస్వామి మాట్లాడుతూ దేశంలో



అంటరానితనం, కుల వివక్షత నిర్మూలనకై కృషిచేసి ,బడుగు బలహీన వర్గాల, దళితుల అభ్యున్నతికి, సమసమాజ స్థాపనకు పాటుపడిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు నేటికీ సజీవంగా ఉన్నాయని, వాటిని ఆచరించి అమలు చేయవలసిన బాధ్యత అందరిపై ఉన్నదని పేర్కొన్నారు .ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఎన్వి నారాయణ ,కోటేశ్వరరావు, సుజాత ,చంద్రమోహన్, ప్రకాష్ రావు ,శివరాం, గురువయ్య, బోధ నేతర సిబ్బంది పకీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## 9 నుంచి 3 వరకు విద్యుత్‌కు అంతరాయం





**దొనకొండ ఏప్రిల్ 14 పెన్ పవర్**

స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం 9 నుండి 3 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ షేక్ నాగూర్ షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు సబ్ స్టేషన్ లో బ్రేకర్స్ మరమ్మత్తుల కారణంగా దొనకొండ పట్టణం మరియు పలు గ్రామాల్లో అంతరాయం ఉంటుందని సబ్ స్టేషన్ పరిధిలో నీ ప్రజలు రైతులు గమనించి సహకరించాలని ఏ ఈ కోరారు.

## ఎడ్ల బల ప్రదర్శన గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పడతాయి

### రైతుల మధ్య స్నేహ సోయబ్రాంతుత్వావల కు దోహదపడతాయి

*శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి చెంత ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల*



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 14**

శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా, సోమవారం గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఎడ్ల బండ లాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఎడ్ల పోటీలు రైతుల ఉత్సాహాన్ని పెంపొందించడమే కాకుండా, వారి కృషిని గుర్తించేందుకు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన ఎడ్ల జతలకు ప్రోత్సాహక బహుమతులను ప్రకటించారు.

ప్రథమ బహుమతి: రూ1,00,000? ద్వితీయ బహుమతి: రూ70,000? తృతీయ బహుమతి: 50,000? చతుర్థ బహుమతి: రూ30,000? లుగా నిర్ణయించారన్నారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఎడ్ల జతకు ప్రోత్సాహక బహుమతి గా రూ5,000?లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పోటీలు రైతుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించడంలో, వారి శ్రమకు గౌరవాన్ని చాటడంలో, గ్రామీణ సంప్రదాయాలను ప్రోత్సహించడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# బి ఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో మునుముందుకు

- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల - ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి

- పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, పలు దళిత సంఘాల ప్రతినిధులు















**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 14**

సమసమాజ స్థాపన కోసం అవిశ్రాంతంగా పోరాడిన బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం దిశగా;రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు చెప్పారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఒంగోలులోని అంబేద్కర్ భవన్ లో జరిగిన వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప మేధావి, దార్శనికుడు అని కొనియాడారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన ఎంతో ముందు చూపుతో ఆలోచించారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయా వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఇదే దృక్పథంతో వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. బడ్జెట్లో చేసిన కేటాయింపులే దీనికి నిదర్శనమని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల కాలనీలలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, పక్కా గృహాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్ళలో మరమ్మతులకు రూ.143 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని, ఇందులో ప్రకాశం జిల్లాకు సుమారు 13 కోట్లను ఇచ్చిందని చెప్పారు. ప్రస్తుత అంబేద్కర్ భవనములో శాశ్వత ప్రాతిపదికన ఫర్నిచర్, మైక్ సిస్టమ్, మరిన్ని ఏ.సీ.లు ఏర్పాటు చేయిస్తానని ప్రకటించారు. అదేవిధంగా అంబేద్కర్ జీవిత చరిత్ర వివరాలతో కూడిన ప్రత్యేక లైబ్రరీని కూడా ఇందులోనే ఏర్పాటు చేసేలా చూస్తానన్నారు. ఒంగోలులో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ను కూడా ఏర్పాటు చేయిస్తానని జనార్దన్ రావు ప్రకటించారు. ఆయా విషయాలలో దళిత సంఘాల ప్రతినిధులు చర్చించుకుని తన వద్దకు రావాలని ఆయన;చెప్పారు. పేద ప్రజల అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, తాను కూడా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం, హక్కుల సాధన కోసం అంబేద్కర్ జీవితాంతం పోరాడారని గుర్తు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని రచించిన ఘనత అంబేద్కరుకే దక్కుతుందని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే జిల్లా యంత్రాంగం పనిచేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో అక్షరాస్యత 62శాతం అని, మహిళల్లో ఇది 53శాతం అని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల్లో అక్షరాస్యత మరింత తక్కువగా ఉన్నట్లు చెప్పారు. ఈ పరిస్థితిని మార్చడంతో పాటు బడి వయస్సు పిల్లలందరినీ బడిలో చేర్పించేలా జిల్లా యంత్రాంగం దృష్టి పెట్టినట్లు తెలిపారు. అన్ని సంక్షేమ కార్యక్రమాలను, పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. వివిధ సంఘాల నాయకులు ప్రస్తావించిన ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రకటించారు. రాష్ట్రంలోనే ప్రకాశం జిల్లాలో ఎక్కువగా బాల్య వివాహాలు జరుగుతున్నాయని, ఎస్సీ, ఎస్టీలలో ఇవి ఎక్కువగా ఉన్నాయని, ఈ పరిస్థితిని సరిదిద్దడంపై యంత్రాంగం దృష్టి సారించినట్లు ఆమె తెలిపారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ చరిత్రను తెలుసుకోలేని వారు భవిష్యత్తును నిర్మించలేరని అన్నారు. అణగారిన ప్రజల జీవితా లలో వెలుగులు నింపేలా సరైన సమయంలో పుట్టిన సరైన మనిషి అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. అంబేద్కర్ పోరాట పటిమను నేటి యువత;స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అంబేద్కర్ స్ఫూర్తితో మరిన్ని పనులు చేయాల్సి ఉందన్నారు. ఎమ్మెల్సీ, రాజ్యసభ ఎన్నికలు, న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. మేయర్ మాట్లాడుతూ చట్టాల రూపకల్పనకు, వ్యవస్థల పనితీరుకు ఆధారమైన రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని ప్రశంసించారు. అంబేద్కర్ కేవలం దళితులకు చెందిన వ్యక్తి మాత్రమే కాదని, ఆయన అందరి వాడని ఆమె అన్నారు. అణగారిన వర్గాల ఐక్యత,వారి హక్కుల సాధనకు జీవితాంతం కృషి చేశారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి కవి, గాయకుడు నూకతోటి శరత్ స్వయంగా రచించి, గానం చేసిన ప్రత్యేక వీడియో గీతాన్ని అతిథులు ఆవిష్కరించి వీక్షించారు. సినిమా థియేటర్లలో ఇంటర్వెల్ సమయంలో ఈ పాటను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే జనార్ధన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి. చిన ఓబులేసు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ. అర్జున్ నాయక్, ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, హౌసింగ్ పీ.డీ. శ్రీనివాస ప్రసాద్, మెప్మా పి.డి. శ్రీహరి, ఏపిఈడబ్ల్యూఐడిసి ఈఈ భాస్కర్ బాబు, ఒంగోలు ఎం.ఈ.ఓ. కిషోర్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు. దళిత, గిరిజన సంఘాల నాయకులు నీలం నాగేంద్రం, ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, చప్పిడి వెంగళరావు, బిల్లా చెన్నయ్య, తోరతోటి ఆనంద్ మాదిగ, పీ.విజయేంద్ర బహుగుణ, కొమ్ము సుజన్ మాదిగ, సిహెచ్ ఆంజనేయులు, సిహెచ్ రవిశంకర్, దారా అంజయ్య, అశోక్ బాబు, పేరం సత్యం, పొట్లూరి లక్ష్మయ్య, పీ. సుభాష్ చంద్రబోస్, టీ. అంజయ్య, వై. శశిభూషణ్, కోటి మాదిగ, లింగంగుంట రవికుమార్, బొమ్మతోటి రమణమ్మ, ఆదిమూలపు ప్రకాష్, రఘురాం, పెద్దిపోగు కోటేశ్వరరావు, గొట్టిముక్కల సురేష్, చప్పిడి కోటేశ్వరరావు, చేజర్ల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్ సైదా, తదితరులు పాల్గొన్నారు. దళిత, గిరిజన సమస్యలను ప్రస్తావిస్తూ వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కలెక్టరును, ప్రజాప్రతినిధులను వారు కోరారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు. దీనికి ముందుగా హెచ్ సి యం సెంటరులోని అంబేద్కర్ విగ్రహానికి, అనంతరం కలెక్టరేట్ సెంటరులోని అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, దళిత సంఘాల ప్రతినిధులు పూలమాల వేసి అంజలి ఘటించారు. హెచ్ సి యం సెంటర్లో కేక్ కట్ చేశారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ కు నివాళులు అర్పించిన బీజేపీ నాయకులు

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 14**

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బిజెపి నాయకులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణం, గిద్దలూరు-నంద్యాల రోడ్డులోని ఆ మహానీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అప్పిశెట్టి మాట్లాడుతూ భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని, భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ గారి కృషి అమోఘమన్నారు. ఈ కార్య క్రమం లో ముఖ్య అతిథిగా జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ పాల్గొని దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని, అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామన్నారు. ఈ కార్య క్రమం లో కొప్పుల నరసింహులు,కొప్పరపు నాగేశ్వర రావు,యువ నాయకులు కె కృష్ణ, వీర చక్రము,సురేష్, మట్టేమల్ల పుల్లయ్య, శివపురం నాగేశ్వర రావు,కొప్పరపు వెంకటేశ్వర్లు, శేషాద్రి, జనార్ధన్, ప్రవీణ్ కుమార్ గౌడ్ పాల్గొనడం జరిగింది.



## డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం ఉద్యమించాలి

**సయ్యద్ హనీఫ్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.**

**పామూరు, పెన్ పవర్ ఏప్రిల్ 14**

డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి పప్పు వెంకోబా రావు మీటింగ్ హాల్ నందు కే. మాల్యాద్రి అధ్యక్షుడు జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్ పాల్గొన్నారు. ముందుగా సిపిఎం నాయకులతో కలిసి డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక ఉద్యమ నేత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల లౌకిక ప్రజాస్వామ్య భారత రాజ్యాంగ రక్షణ కోసం స్వయం ప్రతిపత్రిక సంస్థలకు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పనంగా అప్పజెప్పడం కార్మిక హక్కులు కాలరాయడం వంటి దేశంలో జరుగుతున్నది వాటిని కాపాడడానికి మరో స్వాతంత్ర పోరాటం అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దేశ ప్రజల విచ్ఛిన్నత్కర విధానాలు అమలు చేస్తుందని మతోన్మాద చర్యలు ఉసిగొల్పుతోందని ప్రజలు జాగ్రత్తగా ఐక్య ఉద్యమం నిర్వహించాల్సిన అవసరం ఉందని సయ్యద్ హనీఫ్ అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ అల్లా బాక్స్, గౌస్ బాషా, సి హెచ్. కొండయ్య మండల కార్యదర్శి ఖాదర్బాషా, వెంకటేష్ , పిరామయ్య, విటలరావు , అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో పట్టపగలే భారీ చోరీ

**30 సవర్ల బంగారపు వస్తువులు, రెండు కేజీల వెండిని ఎత్తుకొని వెళ్లిన దుండగులు**

**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితుడు**

**కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్న పోలీసులు**




**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 14**

పొదిలిలో సోమవారం నాడు పట్టపగలే భారీ దొంగతనం జరిగింది స్థానిక విశ్వనాధపురం లోని ఆర్ డబ్ల్యు ఎస్ కార్యాలయం సమీపంలో గల ఒక ఇంట్లో దొంగలు పడి ఇంట్లో ఉన్న సుమారు 30 సార్లు బంగారపు వస్తువులతో పాటు రెండు కేజీల విలువైన వెండిని కూడా ఎత్తుకొని వెళ్లారు బాధితుడు బీరం నాసర్ రెడ్డి ప్రైవేటుగా కరెంటు పనులు చేస్తుంటాడు అతని భార్య కూలి పనులకు వెళుతుంది సోమవారం కూడా ఉదయం నాసర్ రెడ్డి, అతని భార్య తమ పనులకు వెళ్లారు నాసర్ రెడ్డి మధ్యాహ్నం ఇంటికి రాగానే తలుపు తాళాలు పగలగొట్టి ఉంది ఆందోళన చెందిన నాసర్ రెడ్డి ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లోని బీరువా తాళాలు కూడా పగులగొట్టి ఉంది దీంతో ఒక్కసారిగా ఆందోళన చెందిన నాసర్ రెడ్డి బీరువాలో వస్తువులు చూడగా ఏమీ కనిపించలేదు దీంతో దొంగతనం జరిగిందని గ్రహించిన బాధితుడు నాసర్ రెడ్డి ఈ విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు సంఘటనపై పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు నేతృత్వంలో సబ్ ఇన్స్పెక్టర్ వేమన కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## జిల్లా ఎస్పీ ని కలిసిన నూతన మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ




**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 14**

సాధారణ బదిలీలో భాగంగా ఒంగోలు మహిళ పోలీస్ స్టేషన్ కు నూతన డిఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన వి.వి. రమణ కుమార్ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్పీకి జిల్లా ఎస్పీ ప్రత్యేక శు భాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూమహిళా,పిల్లలు సంబంధిత కేసుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శక్తి యాప్ పై మహిళలు, విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, ఇతర అంశాలపై నిర్వహించాల్సిన విధులు, బాధ్యతల పట్ల డిఎస్పీకి పలు సూచనలు తెలియజేశారు.

# ప్రజల ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యం

**- 9 నెలల్లో రూ4 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కులు -**

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే ఏలూరి**



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 14**

ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని, పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడం లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ ను పునరుద్ధరించారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ చికిత్స పొందిన 12 మందికి రూ .9,49,155 లక్షల చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం సంక్షేమం అభివృద్ధిని సమ ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ తొమిది నెలల పాలనలో పర్చూరు నియోజకవర్గంలో పేదలకు నాలుగు కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశామని ఇది ప్రజా ప్రభుత్వానికి నిదర్శనం అన్నారు. ప్రజల రక్షణ ప్రథమ కర్తవ్యం గా భావిస్తూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తూ ఆరోగ్య భద్రత కల్పిస్తున్నామన్నారు. చెక్కుల అందుకున్న వారు వివరాలు ఇలా....

పూనూరు గ్రామానికి చెందిన, గంధం రాజేంద్ర 109,660. బోడవాడ గ్రామానికి చెందిన, సిరిగిరి లక్ష్మి 43914. మార్టూరు గ్రామానికి చెందిన బేరం రవి 1,77,533, శ్రీరామ్ శేషగిరిరావు 105,000. కోనంకి గ్రామానికి చెందిన, వజ్జా సాహిత్య 20,000. రాజుగారిపాలెం చెందిన, ఉప్పలపాటి విష్ణుమూర్తి రాజు 1,11000, దగ్గుపాడు గ్రామానికి చెందిన, రామకృష్ణ,52,132. స్వర్ణ పాలెం గ్రామానికి కి చెందిన కోట లక్ష్మీకాంతమ్మ,38,000. గంగవరం గ్రామానికి చెందిన, కర్రీ హరిబాబు,83,692. మూలగనివారిపాలెం గ్రామాని కి చెందిన, రాజు మధుసూదన రెడ్డి 91,258. సోపిరాలకు గ్రామానికి చెందిన, పల్లపోలు వరలక్ష్మి 71084, చినగంజం గ్రామానికి చెందిన, కొనసాం వెంకటరమణమ్మ 45,882.

# శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.1,10,393/-

**చంద్రశేఖరపురం పెన్ పవర్ ఏప్రిల్ 14**

చంద్రశేఖరపురం మండలం మిట్టపాలెం గ్రామం లో వెలిసియున్న పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ నారాయణ స్వామి దేవస్థానము నకు ఆదివారం భక్తులు నుండి వివిధ రూపాల ద్వారా రూ.1,10,393/- ఆదాయము వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు తెలిపారు టికెట్లు అమ్మకం ద్వారా ఆదాయము రూ.60,880/-, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయము రూ.22,480/- , శాశ్వత అన్నదానం విరాళముల ద్వారా ఆదాయము రూ.24,033/- శ్రీ స్వామివారికి శ్రీపాద కానుకలు విరాళముల ద్వారా ఆదాయము 3,000/- రూపాయలు వచ్చినట్లు తెలిపారు.

# 25 ఏళ్ళ నాటి జ్ఞాపకాలు....

**- ఉత్సాహంగా అర్ధవీడు 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక - చిన్న నాటి జ్ఞాపకాలతో తీరంలో సందడి**





**అర్ధవీడు, పెన్ పవర్ , ఏప్రిల్ 14**

25 ఏళ్ళ నాటి జ్ఞాపకాలు...ఎక్కడో పశ్చిమ ప్రాంత మారుమూల గ్రామంలోని గురుకుల పాఠశాలలో చదివిన చిన్న నాటి చదువులు...సుదీర్ఘ కాలం తర్వాత బాల్య మిత్రులంతా సముద్ర తీర ప్రాంతంలో ఒక్కటైన సందర్భం...వారందరిలో మరుపురాని అనుభూతిని కల్గించింది. ఒంగోలు నియోజకవర్గంలోని కొత్తపట్నం సముద్ర తీర ప్రాంతంలోని చోళా రిసార్ట్లో అర్ధవీడు - 2001, 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ కలయిక ఎంతో ఉత్సాహంగా సాగింది. 25 ఏళ్ల క్రితం కలిపి చదువుకున్న విద్యార్థులు ఒక చోట ఏకం కావడంతో వారి మధ్య ఆనందానికి అవధులు లేకుండాపోయింది. ఒకరుకొకరు అలనాటి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ ఆనంద సాగరంలో మునిగితేలారు. బాల్య మిత్రులతో చదువుకున్న చదువులు, కలిసి తిరిగిన ప్రాంతాలు, చేసిన అల్లరి ఒకరు కొకరు గుర్తు చేసుకుంటూ ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. అరకొర టెక్నాలజీ ఉన్న సమయంలో ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంత మారుమూల గ్రామం అర్ధవీడు గురుకుల పాఠశాలలో చదువుకున్నామని, 25 ఏళ్ళ తరువాత చిన్న నాటి స్నేహితులను కలుసుకోవడం. ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా ఈ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం కావడానికి కమిటీ సభ్యులుగా, నిర్వాహకులుగా వ్యవహరించిన తోటి మిత్రులకు వారి అభినందనలు చెబుతూ భవిష్యత్తులో కూడా ప్రతీ సంవత్సరం మిత్రులంతా కలిసే విధంగా ప్రణాళికలతో ముందుకెళ్తామని కమిటీ సభ్యులు తెలిపారు. చోళ రిసార్ట్లో ఆహార పదార్థాలు, వసతులు చాలా బాగున్నాయని, పర్యాటక ప్రాంతంలో అన్నీ మౌళిక వసతులతో ఇక్కడ ఏర్పాటు చేయడంతో పర్యాటకులు ఇంకా రెట్టింపు ఉత్సాహంతో ఆనందంగా తీరంలో గడపవచ్చునని పూర్వ విద్యార్థులు తెలియజేశారు.

# ఆధునిక భారత సమాజానికి పునాది వేసిన వ్యక్తి బి ఆర్ అంబేద్కర్.

**పొన్నలూరు, పెన్ పవర్ ఏప్రిల్ 14:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేశారు. అనుమోలు సాంబశివరావు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతీయ సమాజానికి ఆయన సూచించిన మార్గం ఆదర్శప్రాయమైనది గా నిలిచిపోతుంది. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య ,గణతంత్ర, లౌకిక రాజ్యాంగ వికసించడంలో అంబేద్కర్ గారి కృషి అమోఘం. భారత రాజ్యాంగ నిర్మాత స్వతంత్ర భారత తొలి నాయి శాఖ మంత్రిగా ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాది వేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మండవ ప్రసాద్,,మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్ మండల టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి,మండవ మురళీ మోహన్, మన్నెం రవణయ్య, మండల టిడిపి ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర, బోయపాటి రవణరెడ్డి , ఉన్నం శ్రీను,మధు నాయుడు , మామిడి వెంకటేశ్వర్లు, పూరిమిట్ల మాల్యాద్రి,దత్తాత్రేయ, నన్నం చెన్నయ్య, ఎస్సీ సెల్ నాయకుడు గంధం నరసయ్య, చుండి సింగయ్యా ,చుండి రాజేష్ , చుండి రమేష్, జడ ప్రకాష్, లేళ్లపల్లి ప్రసాద్ , సంఘం రామారావు, చుక్క రవి తదితరులు పాల్గొన్నారు.




# తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్

**- కన్నుల పండుగగా భీమవరంలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ వేడుక**

**- ముఖ్య అతిథులుగా మంత్రి గొట్టిపాటి ఎమ్మెల్యే ఏలూరి, మారి టైం బోర్డ్ చైర్మన్ సత్య, టిడిపి జిల్లా అధ్యక్షుడు సలగల ,మాజీ ఎమ్మెల్యే గరటయ్య,**

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 14**

తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్ అని, దేశ చరిత్రలో 43 ఏళ్లు లక్షలాదిమంది కార్యకర్తలతో చెక్కుచెదరని ఏకైక పార్టీ తెలుగుదేశమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు లు అన్నారు. సోమవారం ఇంకొల్లు మండలం భీమవరంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహాన్ని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు, మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, మాజీ ఎమ్మెల్యే గరటయ్య తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడారు. రాష్ట్రం సంక్షోభంలో ఉన్న సమయంలో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజలకు అండగా నిలిచారని వారు పేర్కొన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో 1982లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. పార్టీ ఆవిర్భావంతో దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా అద్భుత రికార్డు సృష్టించిందన్నారు. అప్పటి పాలకులు ప్రజల హక్కులను హరిస్తున్న సమయంలో ప్రజల పక్షాన ఎన్టీఆర్ ప్రజల గొంతుకుగా తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజలకు అండగా నిలిచారన్నారు. నాటి నుంచి నేటి వరకు ప్రజలకు అనుక్షణం అండగా నిలుస్తూ ప్రజాసేవ అభివృద్ధి ని కొనసాగిస్తూ కోట్లాదిమంది కార్యకర్తలతో చెక్కుచెదరని పార్టీగా నిలిచిందన్నారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా అరుదైన అద్భుతమైన రోజుగా వర్ణించారు. భారతదేశానికి స్వేచ్ఛ సమానత్వం ఉండాలని పరితపించిన అంబేద్కర్ జయంతి రోజున ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అంబేద్కర్




అడుగుజాడల్లో నిలిచిన మహానేత ఎన్టీఆర్ అన్నారు. సమాజంలో అసమానతలు తొలగించాలని స్వేచ్ఛ సమానత్వం అందించాలని రాజ్యాంగాన్ని అద్భుత రీతిలో రూపొందించారన్నారు. దేశ వ్యాప్తంగా మేధావులను సమీకరించి అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ మంత్రిగా గొట్టిపాటి రవికుమార్ విద్యుత్ శాఖకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు విశేషకృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ఏలూరి కొనియాడారు. నియోజకవర్గంలో తీర ప్రాంతం ,అనేక ఏళ్ల క్రితం




ఏర్పాటుచేసిన స్తంభాలు వైర్లు పూర్తిగా దెబ్బతిన్నాయని నియోజకవర్గంలో విద్యుత్ పునరుద్ధీకరణకు కృషి చేయాలని మంత్రి రవికుమార్ ను కోరారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, పోద వీరయ్య రంగయ్య, శ్రీహరి, షంషుద్దీన్, తాటి నాగేశ్వరరావు , కరి సుబ్బారావు , ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు, చిరంజీవి మండవ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరానికి ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయకం

**వైసిపి కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు**



**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 14.**

మహోన్నత నేత, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని, మన దేశ ఔన్నత్యం కోసం ఆయన అందించిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని ఎంపీపీ.గంగసాని లక్ష్మీ, మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి లు అన్నారు. భారత రాజ్యాంగ రూపశిల్ప, భారత రత్న డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎంపీపీ.గంగసాని లక్ష్మీ, మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి, వైసీపీ మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిచ్చే ఒక అద్భుత గాథ అని అన్నారు. అసాధారణమైన మేధాశక్తి కలిగిన అంబేద్కర్, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా తన చదువును కొనసాగించారని, ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆయన ఎన్నో కష్టాలు పడ్డారన్నారు. బరోడా మహారాజు సాయంతో కొలంబియా విశ్వవిద్యాలయం, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్లో చదివి అర్థశాస్త్రం, న్యాయశాస్త్రం మరియు రాజనీతి శాస్త్రాలలో అత్యున్నత డిగ్రీలు పొందారు. ఆయన జ్ఞాన సంపద అపారమైనదన్నారు. అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్యులన్నారు. భారత దేశానికి దిశా నిర్దేశం చేసిన అంబేద్కర్ రాజ్యాంగం ఏపీలో అమలు కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ వైస్ ఛైర్మన్ షేక్ చాంద్ భాష, కో ఆప్షన్ మచ్చ నాయబ్ రసూల్, మాజీ జడ్పీటీసీ మేడబలిమి గురవయ్య, గట్ల విజయభాస్కర్ రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, అంబటి కొండారెడ్డి, గంధం ఏసు రత్నం, చేనికల శ్రీనివాసులు,తాతపూడి రాము, మిరియం రామారావు, ముడిమాల అనంతరెడ్డి, వీరంరెడ్డి మస్తాన్ రెడ్డి, శ్రీరామ శ్రీనివాసులు, బద్రిస్వామి రంగారెడ్డి, నాయబ్ రసూల్, షేక్ ఖాజావలి, పోలిబోయిన నరసింహ రావు, సీ. హెచ్ మాల్యాద్రి, తుపాకుల ఆంజినేయులు రెడ్డి, పోతుల రమేష్, కందుల శివరామిరెడ్డి, పిన్నిక రత్తయ్య, షేక్ బారాషరీఫ్, కర్లపూడి తిరిపాలు, పాలేటి ప్రేమ్ కుమార్, పిరికిటి వెంకట నారాయణ, పోలు బాలిరెడ్డి,సూరిపోగు మాల్యాద్రి,ఇర్రి వినోద్ రెడ్డి, మితికాల బాలకృష్ణ, మర్రి రాజు, దండు నారాయణ రెడ్డి, ఉడుముల ఆదినారాయణ, కోటపాటి రమణారెడ్డి, చింతలపూడి మల్లికార్జున రెడ్డి, మూలే కోటిరెడ్డి, బోయళ్ల మాధవ, బోయళ్ల తిరుపాలిరెడ్డి, బోయళ్ల మహేష్, షేక్ రసూల్ ఖాన్, కె. బాలసిద్దయ్య, వి. బాలబ్రహ్మచారి, మేడబలిమి దిలీప్, గడ్డం వెంకట నారాయణ రెడ్డి, బోసురెడ్డి, మారంరెడ్డి మాలకొండారెడ్డి, శ్యామల మాల్యాద్రి రెడ్డి, చెనికల వెంగళరావు, జక్కు సుబ్బారెడ్డి, వినవాసులు, పోలు మోహన్, మన్నెపల్లి ప్రతాప్, తాతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, అట్లూరి యాకోబు, యోహాన్, కె. కృపనాధ, బద్దెపూడి జార్జ్, దాసరి సత్యం, షేక్ నాగూర్ భాష, చల్లగొలుసు మాల్యాది,కసిరెడ్డి శ్రీనివాసులరెడ్డి,థమ్సప్ మహబూబ్ బాషా, సీహెచ్ సంజీవయ్య, సీహెచ్ చక్రి, కోడూరి రామసుబ్బారెడ్డి, వాకమళ్ల నరసింహారెడ్డి, గంధం చిన్న పెద్దయ్య, కర్లపూడి తిరుపాలు, కర్లపూడి లింగయ్య, కాకు గంగయ్య, పందిటి దానమయ్య, మేడబలిమి శివకుమార్, మేడబలిమి శివరామయ్య, పావులూరి నారాయణ, కర్లపూడి నారాయణ, కర్లపూడి గోపాల్, తాతపూడి నరసయ్య, తాతపూడి యోసయ్య, తాతపూడి రోశయ్య, తాతపూడి ఎలీషా,బండారి కిరణ్, ఒంగోలు జాన్సన్, పాలేటి విజయకుమార్ తదితరులు పాల్గొని నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# కోవిలంపాడులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**చంద్రశేఖరపురం, పెన్ పవర్, ఏప్రిల్ 14**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా చంద్రశేఖరపురం మండలం కోవిలంపాడు గ్రామంలోని గ్రామస్తులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగాన్ని నిర్మించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముఖ్యపాత్ర పోషించారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగే విధంగా రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ ముఖ్య పాత్ర పోషించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దళితులకు, అణగారిన వర్గాలకు విద్య, ఉపాధి అవకాశాలకు రాజ్యాంగంలో పెద్దపీట వేశారన్నారు. సామాజిక సమానత్వానికి మార్గదర్శకుడు అన్నారు. ఈయన 1891 ఏప్రిల్ 14న మహర్ అనే దళిత కుటుంబంలో జన్మించారన్నారు. దళితులు, అణగారిన వర్గాల హక్కుల కొరకు ఆయన పోరాటం చేశారన్నారు. ఎన్నో వివక్షలను అవమానాలను, ఎదుర్కొని ఉన్నతమైన చదువులు చదివి దళితులకు ఆదర్శంగా నిలిచారన్నారు. అంబేద్కర్ యువతను ఉద్దేశించి చెప్పే మాట విద్యను సంపాదించు, చైతన్యవంతంగా పోరాటం చేయి, ఐక్యతగా ఉండి సాధించు. ఈ మాటను ప్రతి విద్యార్థి తప్పక పాటించాలని తెలిపారు. నేడు యువత అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడవాలని యువతకు సూచించారు. దళిత, పీడిత బహుజన వర్గాల ఆశా కిరణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. దళితులపై జరుగుతున్న అంటరానితనాన్ని రూపుమాపడానికి దళితులకు సమాన హక్కులను కల్పించడానికి ఆయన చేసిన కృషి ఎనలేనిది అన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో దళితులకు, అనగారిన వర్గానికి న్యాయం జరిగేలా పెద్దపీట వేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం నేటి యువత ముందుండి పోరాడాలన్నారు. నేటి యువత అంబేద్కర్ స్ఫూర్తితో




మెలగాలని పోరాట పటిమను కలిగి ఉండాలని తెలిపారు నేటి విద్యార్థులు అంబేద్కర్ ఆచరించి చూపించిన అడుగుజాడల్లో నడవాలని విద్యను అభ్యసించే ప్రతి విద్యార్థి ఆయన స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత చదువులు చదవాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన ఆశయ సాధనలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని రాజ్యాంగ రూపకర్తగా ఎదిగారు అన్నారు. అటువంటి పట్టుదలతో నేటి యువత ముందుకు సాగాలని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, యన్.సి.మాలకొండయ్య, ఉప సర్పంచ్ తీకెనం బాబురావు, ఎంపీటీసీ గోను సరస్వతి వెంకటేశ్వర రెడ్డి, మాజీ సర్పంచ్ నన్నసాని యయాద్రి, నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, అమడసాని కేశవరెడ్డి, చందలూరి కాశయ్య, ఎలికా నాగేశ్వరరావు, కాలువ నర్సయ్య, చావా చంద్రశేఖర్, కోనంగి వెంకట కొండయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ సిద్ధాంతాలు ఆదర్శనీయం: జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 14**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా సోమవారం ఒంగోలులోని హెచ్ సి యం కళాశాల ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి, జిల్లా ఎస్పీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ ప్రస్తుతం భారత దేశం శాంతి, అభివృద్ధి, సమతుల్యంవైపు ప్రయాణిస్తూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందంటే అది ఆనాడు దార్శనికుడు అయినా అంబేద్కర్ ఆధ్వర్యంలో లిఖించబడిన ప్రస్తుత రాజ్యాంగం కారణమని, ఒక కుల మత అభివృద్ధికే కాకుండా సమాజం క్షేమం కోరి ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించారన్నారు. అంబేద్కర్ గొప్ప విద్యావేత్త, మహా జ్ఞాని, న్యాయవాది, సంఘ సంస్కర్త, రాజనీతిజ్ఞుడని, దేశ ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో, పరస్పర గౌరవంతో వసుధైక కుటుంబంలా కలిసిమెలసి జీవించాలని, పేదలు, బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు పాటుపడ్డారని, అంటరానితనం, వివక్ష నిర్మూలించాలని అలుపెరగని పోరాటం చేసిన కృషీ వలుడని కొనియాడారు. అంబేద్కర్ చదువుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, ఎన్నో కష్టాలు ఎదురైనా ఎంతో పట్టుదలగా చదువుకున్నారని, ప్రతి ఒక్కరూ చదువుకు ప్రాముఖ్యత ఇవ్వాలని దాని ద్వారానే మార్పు వస్తుందన్నారు. నేటి తరం యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలన్నారు.



చట్టం ముందు అందరూ సమానం అనే తిరుగులేని హక్కును ఈ దేశపౌరులందరికీ రాజ్యాంగం ద్వారా ప్రసాదించిన మహామనిషని, ఈ హక్కును పరిరక్షించటంలో పోలీసు శాఖ నిత్యం పని చేస్తుందన్నారు. అంబేద్కర్ గారి ఆలోచనా విధానాన్ని ఆయన ఆశయాలను, ఆకాంక్షలను నెరవేరేలా అందరూ పాటుపడాలని, సమ సమాజ స్థాపనకు, దేశ ప్రగతికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డీఎస్పీ రాయపాటి.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, మహిళ పియస్ డిఎస్పీ రమణ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, మహిళా పియస్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఒంగోలు తాలూకా సీఐ అజయ్ కుమార్, ఒంగోలు సిసిఎస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐలు సీతారామిరెడ్డి, రమణ రెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# దొందూ దొందే..

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ తులసి రెడ్డి**




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 14**

వైకాపా, టిడిపి కూటమి దొందూ దొందే అని,రాష్ట్రానికి రాహు కేతువులు గా దాపురించాయని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. ఒంగోలులో సోమవారం మీడియా సమావేశం లో మాట్లాడుతూ జగన్ అరచేతిలో వైకుంఠం చూపిస్తే చంద్రబాబు కైలాసం చూపిస్తున్నారని అన్నారు. రాష్ట్ర పరిస్థితి పెనం మీదనుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైందని అన్నారు. వైకాపా రాష్ట్రాన్ని అప్పుల,అరాచక,ఆటవిక,మద్య,జూద, డ్రగ్,గంజాయి ఆంధ్ర ప్రదేశ్ గా చేసిందన్నారు. కూటమి పాలన అంతకంటే అధ్వాన్నంగా తయారైందని, మండలానికి నాలుగు మద్యం షాపులు,నలభై బెల్టు షాపులు అన్నట్లు మద్యం పాలసీ తయారయిందని విమర్శించారు. పాఠశాలల్లో కూడా డ్రగ్స్,గంజాయి ప్రవేశించాయని, వైకాపా కంటే ఎక్కువ గా కూటమి ప్రభుత్వం అప్పులు చేస్తోందని చెప్పారు. ప్రజల పై రు 15485 కోట్ల అదనపు భారం విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో మోపిందని మండిపడ్డారు. నిరుద్యోగ భృతి ,తల్లికి వందనం,అన్నదాత సుఖీ భవ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆడబిడ్డ నిధి అమలు కాలేదన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకం అని,వక్ఫ్ బోర్డు ముస్లిం లకు సంబంధించిన బోర్డు అని ఇందులో ముస్లిం లు కానివారిని నియమించడం అన్యాయం అన్నారు. వక్ఫ్ బోర్డుకు దానం చేయాలంటే 5 సంవత్సరాలు ఇస్లాం ఆచరించి వుండాలనడం విడ్డూరం అని తులసి రెడ్డి అన్నారు. మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మస్తాన్ వలి మాట్లాడుతూ వక్ఫ్ బిల్లు ముస్లిం సంపద దోచుకునే దురుద్దేశం తో బీజేపీ పార్టీ రాజ్యాంగ విరుద్ధంగా చేస్తున్న కుట్ర అని అన్నారు. డిసిసి అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ సూపర్ 6 హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది అన్నారు. ఈ సమావేశంలో ఏపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు తిరకపల్లి నాగలక్ష్మి, ఒంగోలు నియోజకవర్గ కోఆర్డినేటర్ బిఆర్ గౌస్, సంతనూతలపాడు కోఆర్డినేటర్ పాలపర్తి విజేష్ రాజ్, జిల్లా కెకెసి అధ్యక్షులు ఉంగరాల శ్రీను, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మన్నం ప్రసన్న రాజు, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు టి . సుధీర్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రసూల్, గోరంట్ల కోటేశ్వర రావు, బొడ్డు సతీష్, పిల్లి వేంకటేశ్వర రెడ్డి, కాకర్ల వేణు, పైనం మధు, దాసరి సతీష్ పాల్గొన్నారు.

# హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి.బి ఆర్ అంబేద్కర్



**పొన్నలూరు, పెన్ పవర్ ఏప్రిల్ 14**

మండల కేంద్రమైన పొన్నలూరులో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి టీసి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్.. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయులకు పరిచయం చేయక్కర్లేని పేరు. అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుంది. అంటరానితనంపై ఆయన పూరించిన సమరశంఖం నేటికీ ఆగ్రహజ్వాలలు పెల్లుబుకుతూనే ఉంది. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడాయన అని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, వైసీపీ కొండ నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు పల్నాటి వెంకటేశ్వర రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాచరణ కార్యదర్శి కాటా మాధవరావు, మాజీ సర్పంచ్ దుద్దుగుంట మల్లికార్జున్ రెడ్డి, మాజీ జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, సర్పంచులు అనుమోలు ప్రసాద్ , దాసర రవి, పెరుగు కోటేశ్వరరావు, పచ్చవ వంశీకృష్ణ, సాదు మధు, సాదు మణికుమార్, దుద్దుగుంట బాలకోటిరెడ్డి, తన్నీరు మాల్యాద్రి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్పీడ్ గన్ వచ్చేస్తున్నాడు: లక్నోకి బిగ్ రిలీఫ్.. జట్టులో చేరనున్న రూ.11 కోట్ల యువ పేసర్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 లో వరుస విజయాలు సాధిస్తున్న లక్నో సూపర్ జయింట్స్ కు గుడ్ న్యూస్. ఆ జట్టు యువ ఫాస్ట్ బౌలర్ మయాంక్ యాదవ్ గాయం కారణంగా పూర్తిగా కోలుకున్నాడు. అతను ప్రస్తుతం పూర్తి ఫిట్ నెస్ సాధించి ఐపీఎల్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడు. తొలి ఆరు మ్యాచ్ లకు దూరంగా ఉన్న మయాంక్ మంగళవారం (ఏప్రిల్ 15) లక్నో జట్టులో చేరనున్నాడు. శనివారం (ఏప్రిల్ 19) రాజస్థాన్ రాయల్స్ తో జరగబోయే మ్యాచ్ కు అందుబాటులో ఉండనున్నాడు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఈ రూ. 11 కోట్ల యువ బౌలర్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

మయాంక్ ఆడటానికి ఫిట్‌గా ఉన్నాడని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. అయితే తుది నిర్ణయం ఎల్ఎస్‌జి కోచింగ్ సిబ్బందిపై ఆధారపడి ఉంటుంది. ఐపీఎల్ కు ముందు నడుం గాయంతో ఇబ్బంది పడిన మయాంక్.. ఏప్రిల్ రెండవ వారం నాటికి కోలుకుంటాడని భావించినా అతని రాక మరింత ఆలస్యమైంది. లక్నో సోమవారం (ఏప్రిల్ 14) చెన్నై సూపర్ కింగ్స్ తో మ్యాచ్ ఆడనుంది. లక్నోలో ఈ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ మయాంక్ దూరమైనా శనివారం (ఏప్రిల్ 19) రాజస్థాన్ రాయల్స్ తో జరగబోయే మ్యాచ్ ఆడడం దాదాపుగా ఖాయమైంది. పంత్ సారథ్యంలోని లక్నో ఇప్పటివరకు ఆరు మ్యాచ్ ల్లో నాలుగు విజయాలు సాధించింది. గత సీజన్ లో అద్భుత ప్రదర్శనతో అదరగొట్టిన మయాంక్ యాదవ్ ని మెగా వేలంలో లక్నో ఫ్రాంచైజీ 11 కోట్లు చెల్లించి రిటైన్ చేసుకుంది. మయాంక్ లేకపోవడంతో లక్నోకి పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. అతని లేని లోటు స్పష్టంగా తెలుస్తుంది. మయాంక్ రాకతో లక్నో మరింత పటిష్టంగా మారనుంది. ఐపీఎల్ 2024 సీజన్ లో మయాంక్ యాదవ్ లక్నో తరపున నాలుగు మ్యాచ్ ల్లో 7 వికెట్లు పడగొట్టాడు. గంటకు 150 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేస్తూ ఒకసారిగా అందరి దృష్టిని ఆకర్షించాడు.

రెండేళ్ల కిందటే మయాంక్ ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. 2022 మెగా వేలంలో లక్నో అతన్ని రూ.20 లక్షల కనీస ధరకు కొనుగోలు చేసింది. అయితే, ఆ సీజన్‌లో అతనికి ఒక్క అవకాశమూ రాలేదు. అనంతరం 2023 ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి ముంది గాయం కావడంతో టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. అలా అని లక్నో అతన్ని వదులుకోలేదు. అతనిపై నమ్మకం ఉంది అవకాశం ఉంది. దాన్ని మయాంక్ ఒడిసి పట్టుకున్నాడు. అరంగేట్ర మ్యాచ్‌లోనే సత్తాచాటి తొలి మ్యాచ్‌లోనే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. ఐపీఎల్ 2025 సీజన్ లో ఈ యువ ఫాస్ట్ బౌలర్ పై చాలా అంచనాలు ఉన్నాయి

# బెంగళూరుకు రా.. నీకు గిఫ్ట్ రెడీగా ఉంది: శ్రీలంక క్రికెటర్‌కు మాటిచ్చిన కోహ్లీ



**హైదరాబాద్ పెన్ పవర్:** రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ సహచర క్రికెటర్ల పట్ల మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నాడు. ఆదివారం (ఏప్రిల్ 13) జైపూర్ లోని మాన్సింగ్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ వానిందు హసరంగాకు ప్రామిస్ చేశాడు. మ్యాచ్ తర్వాత కోహ్లీ, హసరంగా మధ్య సరదాగా సంభాషణ జరిగింది. కోహ్లీ బ్యాట్ ను పట్టుకొని హసరంగా "నైస్ బ్యాట్" అంటూ కితాబులిచ్చాడు. దీనికి కోహ్లీ సానుకూలంగా స్పందించిన తీరు ఆకట్టుకుంటుంది."బ్యాట్ నీకు కూడా కావాలా.. నా దగ్గర ఉన్న బ్యాట్ నీకు ఇస్తాను. బెంగళూరులో కలుద్దాం అక్కడ నీకు బ్యాట్ ఇస్తాను". అని విరాట్.. లంక స్పిన్నర్ తో అన్నాడు. కోహ్లీ సమాధానానికి హసరంగా సంతోషంతో ఉప్పొంగిపోయాడు. ఇప్పటికే తన దగ్గర ఉన్న చాలా బ్యాట్ లను కోహ్లీ సహచర క్రికెటర్లకు గిఫ్ట్ గా ఇచ్చిన సంగతి తెలిసిందే. కోహ్లీకి హసరంగాకు మధ్య చక్కని అనుబంధం ఉంది. గతంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తరపున కోహ్లీతో హసరంగా కలిసి ఆడాడు. ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ జట్టు తరపున హసరంగా ఆడుతున్నాడు. బెంగళూరు వేదికగా గురువారం (ఏప్రిల్ 24) చిన్న స్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య మరో మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ లో హసరంగాకు కోహ్లీ తన దగ్గర బ్యాట్ ను గిఫ్ట్ గా ఇవ్వనున్నట్టు తెలుస్తుంది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కీలక విజయాన్ని అందుకుంది. ఆదివారం (ఏప్రిల్ 13) రాజస్థాన్ రాయల్స్ పై అలవోక గెలుపుతో టోర్నీలో నాలుగో విక్టరీని తమ ఖాతాలో వేసుకుంది. మొదట బౌలర్లు కట్టుదిట్టంగా రాణించడంతో పాటు.. ఛేజింగ్ లో సాల్ట్(33 బంతుల్లో 65:5 ఫోర్లు, 6 సిక్సర్లు), విరాట్ కోహ్లీ (45 బంతుల్లో 65: 4 ఫోర్లు, 2 సిక్సర్లు) దంచి కొట్టారు. మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 173 పరుగుల డీసెంట్ టోటల్ చేయగలిగింది. లక్ష్య ఛేదనలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 17.3 ఓవర్లలో కేవలం వికెట్ మాత్రమే కోల్పోయి 175 పరుగులు చేసి

# నా ఇన్నింగ్స్‌కు విలువే లేదు: కరుణ్ నాయర్



**హైదరాబాద్ పెన్ పవర్:** కరుణ్ నాయర్ ఐపీఎల్ పునరాగమనం ఘనంగా జరిగింది. బ్యాటింగ్‌పరంగా అద్భుతంగా ఆడాడు. అయితే, తాను ప్రాతినిధ్యం వహించిన ఢిల్లీ క్యాపిటల్స్ కు ఓటమి ఎదురుకావడం నిరాశపరిచిందని కరుణ్ వ్యాఖ్యానించాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబయితో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ 12 పరుగుల తేడాతో ఓడిపోయింది. వన్‌డౌన్‌లో వచ్చిన కరుణ్ నాయర్ 40 బంతుల్లో 89 పరుగులు చేశాడు. అయితే, ఆఖర్లో వరుసగా మూడు రనౌట్లు కావడంతో ఢిల్లీ పరాజయం చవిచూసింది. తన ప్రదర్శనపై విలేకర్లు అడిగిన ప్రశ్నకు కరుణ్ నాయర్ సూపర్ సమాధానం ఇచ్చాడు. "నా ఇన్నింగ్స్‌పై మాట్లాడటానికి ఏమీ లేదు. ఇప్పుడు పెద్ద ప్రయోజనమూ లేదు. మంచి ఆటతీరే ప్రదర్శించా. కానీ, నా టీమ్ ఓడిపోయింది. కాబట్టి, ఆ ఇన్నింగ్స్‌కు విలువే లేదు. విజయం సాధించనప్పుడు ఎంత గొప్ప ఇన్నింగ్స్ అయినా వాల్యూ ఉండదు. ఈ సీజన్‌కు ముందు నేను ఐపీఎల్‌లో ఆడతాననే నమ్మకంతోనే ఉన్నా. ఎప్పుడు అవకాశం వచ్చినా నిరూపించుకొనేందుకు సిద్ధంగానే ఉన్నా. మనసులో మాత్రం క్రీజ్‌లోకి వెళ్లాక అత్యుత్తమ ఆటతీరు ప్రదర్శించాలని భావించా. ఇన్నింగ్స్‌ను వేగవంతం చేయడానికి కొన్ని బంతులు తీసుకున్నా. పవర్ ప్లేలో దూకుడుగా ఆడాల్సి ఉంటుంది. నేను మామూలుగా ఆడే షాట్లనే కొట్టా. నాకు అన్నీ కలిసొచ్చాయి. నా బ్యాటింగ్ పరంగా సంతోషంగానే ఉన్నా. మా జట్టు విజయం సాధించి ఉంటే ఇంకా బాగుండేది" అని కరుణ్ వెల్లడించాడు.

**ఫాఫ్ లేని లోటు..**

"పవర్ ప్లేలో ఫాఫ్ డుప్లెసిస్ డేంజరస్ బ్యాటర్. అతడు లేని లోటును పూరించాల్సిన బాధ్యత నాది. బెంచ్‌పై ఉన్న ఆటగాళ్లంతా తమ అవకాశం కోసం ఎదురుచూస్తూ ఉన్నారని తెలుసు. అందుకే మెంటల్లీ నేను కూడా నా ఛాన్స్ కోసం సిద్ధంగానే ఉన్నా. తుది జట్టు ఎంపిక ఎప్పుడూ కఠినమే. ఆ విషయంలో మేనేజ్‌మెంట్ ఏం నిర్ణయం తీసుకున్నా గౌరవిస్తా. నా సన్నద్ధతను ఎప్పుడూ కొనసాగిస్తూనే ఉంటా. అవకాశం వచ్చినప్పుడు అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తా" అని వెల్లడించాడు.

కాల్విన్ క్లీన్ లోదుస్తుల లో దిశా పటానీ స్టన్స్



# ఐటమ్ నంబర్‌కు కోటి అందుకుంది!



సాధారణ శైలిలో కేతిక యొక్క అద్భుతమైన స్నాప్‌షాట్‌లు



సౌతిండియన్ అమ్మాయిగానే ప్రపంచం గుర్తిస్తుంది. రెండు దశాబ్ధాల కెరీర్ లో తమన్నా ఎన్నో ఒడిదుడుకులను చవి చూసింది. కెరీర్ లో ఉన్నత స్థానానికి ఎదిగింది.ఇటీవల వరుస చిత్రాల్లో నటిస్తూనే, ప్రత్యేక గీతాల్లోను నర్తిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. బాలీవుడ్ చిత్రం - రైడ్ 2 - లోని తన తాజా స్పెషల్ డ్యాన్స్ నంబర్ - నషా - తో మరోసారి అభిమానుల హృదయాలను దోచుకుంది. అజయ్ దేవ్‌గన్ - రితేష్ దేశ్‌ముఖ్ తదితరులు నటించిన ఈ చిత్రం నుంచి తాజా సింగిల్ ఇప్పటికే సంచలనం సృష్టించింది. ఈ పాటలో తమన్నా కనిపించడం ఫ్యాన్స్ కి కొత్త ఊపు తెచ్చింది. ఇటీవల మూడు భాషల్లో ప్రత్యేక గీతాల్లో ఆఫర్లు అందుకుంటోంది. తనదైన అద్భుత డ్యాన్స్ ప్రదర్శనలతో తమన్నా వేగంగా పేరు తెచ్చుకుంటోంది. స్త్రీ 2 లోని - ఆజ్ కి రాత్ - లో తమన్నా కిల్లింగ్ మూవ్స్ కుర్రకారు హృదయాలను దోచాయి. మెరిసే ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించి, తమన్నా తన అద్భుతమైన కదలికలు హావభావాలతో స్క్రీన్ ని మరిగించింది. అభిమానులు తమన్నా ఎనర్జిటిక్ డ్యాన్సులను ప్రశంసించారు.. ఇటీవలి కాలంలో అత్యుత్తమ ఐటెం సాంగ్‌లలో ఒకటిగా నిలిచింది. ఇప్పుడు తమన్నా మరో సంచలనాత్మక పాట - నాషా - తో తిరిగి హీట్ పెంచింది. దీనిని ప్రతిభావంతులైన జంట పియూష్-షాజియా కొరియోగ్రఫీ చేశారు. తమన్నా బోల్డ్ గ్లామరస్ లుక్ ని ఎలివేట్ చేస్తూనే, హై-ఎనర్జీ డ్యాన్స్‌లతో హీటెక్కించింది. ప్రస్తుతం ఈ పూర్తి పాట సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ట్రెండింగ్‌లో ఉంది. పరిశ్రమలో బజ్ ప్రకారం.. తమన్నా భాటియా - నాషా - లో నటించడానికి రూ.1 కోటి వసూలు చేసినట్లు తెలిసింది. ఇంతకుముందు - ఆజ్ కి రాత్ - కోసం కోటి వసూలు చేసిందని టాక్ ఉంది. తనదైన అందం, అద్భుత అభినయంతో మెప్పిస్తున్న తమన్నాకు ఈ తరహా అవకాశాలు ఇటీవల ఎక్కువయ్యాయి.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com